www.samajikatelanganadaily.in
APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ తెలుగు దినపత్రిక

Circulated to Hyderabad, Ranga Reddy, Karimnagar, Nalgonda, Adilabad, < Mahbub Nagar, Khammam, Medak, Nizamabad

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 65 | శనివారం 2-08-2025 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-





డా.పోదిలా వెంకట్

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు కడుతున్నాం

## ఉచిత విద్య వైద్యం ఇవ్వాలి..



# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం



- అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు
- వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ డియా పేరుతో అరాచకాలు
- నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె

-మిగతా 2 లో



# మరోసారి సుంకాలతో విరుచుకుపడిన ట్రంప్..

- 70కిపైగా దేశాలపై పెరిగిన టారీఫ్‌లు

వాషింగ్టన్

ప్రపంచ దేశాలపై సుంకాలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. 70కిపైగా దేశాలపై ఉన్న పరస్పర సుంకాలను 10 శాతం నుంచి 41 శాతం వరకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశారు. కెనడాపై ఇప్పటివరకు 25 శాతంగా ఉన్న టారీఫ్‌లను 35 శాతానికి పెంచారు. ఇక భారత్‌పై 25 సుంకాలు విధిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ట్రంప్.. అత్యధికంగా సిరియాపై 41 శాతం సుంకాలు విధించారు. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో యూరోపియన్ యూనియన్‌కు సుంకాల విషయంలో కొంత వెసులుబాటు కల్పించారు. 15 శాతం కంటే ఎక్కువ సుంకాల రేట్లు ఉన్న వస్తువులకు కొత్త టారీఫ్‌ల నుంచి

-మిగతా 2 లో



# సీఎం రేవంత్ రెడ్డికి 'కాళేశ్వరం' నివేదిక

- అందజేసిన భట్టి, ఉత్తమ్, పొంగులేటి
- బీసీ రిజర్వేషన్ల తరహాలోనే అధ్యయనానికి ప్రత్యేక కమిటీ
- 4న క్యాబినెట్‌కు 'యాక్షన్' రిపోర్టు

-హైదరాబాద్

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ నివేదికను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని

-మిగతా 2 లో

# మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి..



న్యూఢిల్లీ,

భారత ఎన్నికల సంఘం పై లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని చెప్పారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది. దానికి సంబంధించి ఇవాళ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. అయితే ఈ సవరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రస్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని తాము ఎప్పటినుంచో అనుమానిస్తున్నామన్నారు.మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ

-మిగతా 2 లో



# గొర్రెల పంపిణీ స్కాం రూ.వెయ్యి కోట్ల పైనే

- ఏడు జిల్లాల్లోనే రూ.258 కోట్లకు పైగా స్వాహా
- తాజా సోదాల్లో వెల్లడైన నిజాలు : ఈడీ

**హైదరాబాద్/సామాజిక తెలంగాణ న్యూస్ ఆగస్టు 01**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ స్కీమ్‌కు సంబంధించి ప్రభుత్వ ఖజానాకు రూ.వెయ్యి కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ''గతనెల 30న హైదరాబాద్‌లో తాము ఎనిమిది మంది ఇండ్లలో జరిపిన సోదాల్లో జరిగిన కుంభకోణానికి సంబంధించి పలు ఆధారాలు లభించాయి. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మాజీ మంత్రి తలసాని

-మిగతా 2 లో

## మోగిన ఉపరాష్ట్రపతి

# ఎన్నిక నగారా

## ఆగస్టు 7న నోటిఫికేషన్ జారీ

- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక... అదేరోజు ఫలితం ప్రకటన

**న్యూఢిల్లీ**

ఉపరాష్ట్రపతి ఎన్నిక నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఉపరాష్ట్రపతి ఎన్నిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ ఉండనున్నట్టు తెలిపింది. ఆగస్టు 7న ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ కానున్నట్టు స్పష్టం చేసింది. నామినేషన్ల స్వీకరణకు ఆగస్టు 21ని ఎన్నికల సంఘం ఖరారు చేసింది.



స్వీకరించిన నామినేషన్ల పరిశీలన 22న జరగనుంది. ఆగస్టు 25లోపు నామినేషన్ల ను ఉపసంహరించుకో వచ్చని పేర్కొంది. సెప్టెంబర్ 9న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎన్నిక, ఆ తరువాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ

-మిగతా 2 లో

# సాగర్ కెనరా బ్యాంకును తరలించొద్దు

## బ్యాంకు ఖాతాదారులు



నాగార్జునసాగర్,ఆగస్టు1 సామాజిక తెలంగాణ

నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో ఉన్న కెనరా బ్యాంకును సాగర్ నుంచి తరలించవద్దని బ్యాంకు ఖాతాదారులు కోరుతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా నాగార్జునసాగర్ హిల్ కాలనిలో సాగర్ ప్రజలకే కాకుండా సాగర్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల, తండాల రైతులకు సేవలు అందించిన కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియా కు తరలించడానికి రంగం సిద్ధమైంది.

-మిగతా 2 లో

# గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

- ఒకే రోజు 2014 రేషన్ కార్డుల పంపిణీ
- పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీ=ూ
- కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి/హైదరాబాద్/సామాజిక తెలంగాణ న్యూస్ ఆగస్టు 01**

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండలం మరియు మున్సిపాలిటీకి సంబంధించి శుక్రవారం 2014 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండల కేంద్రం లో సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 2014 మంది లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అందచేశారు

-మిగతా 2 లో



# దేవరకొండ పోలీస్ స్టేషన్ నూతన సిఐ గాపి వెంకట్ రెడ్డి

దేవరకొండ /సామాజిక తెలంగాణ/ఆగస్టు 1

దేవరకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పి వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ డివిజన్ రిపోర్టర్ కే వెంకటేశ్వర్లు ఎస్టైన్ టీవీ న్యూస్ ఛానల్ డివిజన్ రిపోర్టర్లు ఎస్ వెంకటేశ్వర్ల నేత ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలు అందుకు సహకరించాలని ఆయన అన్నారు. బస్టాండు నుండి మీనాక్షి హెూటల్ వరకు ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంవల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయని తప్పకుండా ఆ సమస్యలను ప్రజల సహకారంతో కచ్చితంగా ట్రాఫిక్ సమస్యను లేకుండా చూస్తామని, ప్రజలు తమ సమస్యలపై పోలీస్ స్టేషన్ వస్తే వారి





సమస్యలను పరిష్కారం చేస్తామని ప్రజలకు ఏ సమస్య వచ్చిన నిర్భయంగా దేవరకొండ పోలీస్ స్టేషన్ కి వచ్చి పిర్యాదు చేసినట్లయితే తక్షణమే స్పందించి వారికి న్యాయం జరిగేలా చేస్తామని సిఐ పి వెంకట్ రెడ్డి అన్నారు.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక

శనివారం 02 ఆగస్టు 2025

### మా దగ్గర ఆటంబాంబు లాంటి

# ఆధారాలున్నాయి..

(మొదటి తరువాయి)

అక్రమాలు జరిగాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే ఈసీ వ్యవహారం బయటపడిందని చెప్పారు. ఆరు నెలలపాటు తాము సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను సాధించామన్నారు.ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశమే ఉండదని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. బీజేపీ కోసమే ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని, ఇది దేశద్రోహం కంటే తక్కువేం కాదని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ తాము వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ దాక్కున్నా కనిపెడతామని వార్నింగ్ ఇచ్చారు.

## మరోసారి సుంకాలతో విరుచుకుపడిన ట్రంప్..

(మొదటి తరువాయి)

మినహాయింపునిచ్చారు.
పరస్పర సుంకాలు ఏ దేశంపై ఎంతంటే..
41 శాతం- సిరియా
40 శాతం- లావోస్, మయన్మార్
39 శాతం- స్విట్జర్లాండ్
35 శాతం- ఇరాక్, సెర్బియా
30 శాతం- అల్జీరియా, బోస్నియా, హెర్జ్‌గోవినా , లిబియా, దక్షిణాఫ్రికా
25 శాతం- భారత్, బ్రూనై, కజక్‌స్థాన్, మాల్డోవా, టునీషియా
20 శాతం- బంగ్లాదేశ్, శ్రీలంక, తైవాన్, వియత్నామ్
19 శాతం- పాకిస్థాన్, మలేషియా, ఇండోనేషియా, కంబోడియా, ఫిప్పీన్స్, థాయ్‌లాండ్
18 శాతం- నికరాగువా
15 శాతం- ఇజ్రాయెల్, జపాన్, టర్కీ, నైజీరియా, ఘనా, పలు ఇతర దేశాలు
10 శాతం- బ్రెజిల్, యూకే, ఫ్లాక్‌లాండ్ దీవులు

## గొర్రెల పంపిణీ స్కాం రూ.వెయ్యి కోట్ల పైనే

(మొదటి తరువాయి)

శ్రీనివాస్‌యాదవ్ వద్ద ఓఎస్డీగా పని చేసిన జి.కళ్యాణ్ నివాసంతో పాటు మరికొందరు మధ్య దళారుల నివాసాల్లో తమ సోదాలు కొనసాగాయి. ఈ సోదాల్లో ఒకరి ఇంటి నుంచి రూ.200కు పైగా నకిలీ లబ్దిదారులకు సంబంధించిన పాస్‌బుక్‌లు, డెబిట్‌కార్డులు, బ్లాంక్ చెక్‌బుక్‌లు, ఇతర సామాగ్రిని స్వాధీనపర్చుకున్నాం. మరో ఇంటి నుంచి 32 సెల్‌ఫోన్లు, 20కి పైగా సిమ్‌కార్డులను స్వాధీనపర్చుకున్నాం. ఇప్పటివరకూ తాము జరిపిన దర్యాప్తులో ఏడు జిల్లాల్లోనే రూ.258.98 కోట్లు స్వాహా చేసినట్టు తేలింది.
ఈ దామాషాలోనే పరిశీలించగా మొత్తం 33 జిల్లాలకు సంబంధించి రూ.వెయ్యి కోట్ల వరకు పశుసంవర్ధక శాఖకు చెందిన కొందరు అధికారులు, దళారులు స్వాహా చేసినట్టు రూఢ అవుతున్నది. 2021లోనే గొర్రెల పంపిణీకి సంబంధించి కాగ్ జరిపిన ఆడిట్‌లో భారీ ఎత్తున నిధుల గోల్‌మాల్‌తో పాటు అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్టు తేలింది. ముఖ్యంగా నకిలీ లబ్దిదారులను సృష్టించి వారి పేరిట బ్యాంకు ఖాతాలు తయారు చేసి, అందులోకి గొర్రెల పంపిణీ స్కీమ్‌కు సంబంధించిన నిధులను డిపాజిట్ చేసి మోసానికి పాల్పడ్డారు. కొన్ని రాష్ట్రాల నుంచి గొర్రెలను తీసుకువచ్చినట్టు, వాటిని లబ్దిదారులకు చేరవేసినట్టు నకిలీ బిల్లులు, ఇన్వాయిస్‌లు సృష్టించి భారీ ఎత్తున నిధుల గోల్‌మాల్‌కు పాల్పడ్డారు. ముఖ్యంగా గొర్రెలను పంపిణీ చేయటానికి ఉపయోగించిన వాహనాల నెంబర్లు కూడా నకిలీవేనని బయటపడ్డాయి. ఇందులోనే ఒక గొర్రెల పంపిణీదారుడికి చెల్లించాల్సిన రూ.2.1 కోట్లను ఆయన ఖాతాలో వేయకుండా ఈ శాఖకు చెందిన ఒక డిప్యూటీ డైరెక్టర్ దారి మళ్లించినట్టుగా కూడా బయటపడింది. ఈ కుంభకోణానికి సంబంధించి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగానే తమ దర్యాప్తు కొనసాగుతున్నది. కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము స్వాహా వెనుక మనీలాండరింగ్ కూడా చోటు చేసుకున్నది. ఈ కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నది" అని ఈడీ అధికారులు వివరించారు.

## మోగిన ఉపరాష్ట్రపతి ఎన్నిక నగారా

(మొదటి తరువాయి)

జరగనుంది. జులై 22న జగదీప్ ధన్కర్ అనూహ్యంగా ఉపరాష్ట్ర పతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆరోగ్య కారణాల రీత్యా తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా అందజేశారు. ఇందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నికకు ప్రక్రియను ప్రారంభించింది. అందులో భాగంగా షెడ్యూల్‌ను విడుదల చేసింది.

### ఉపరాష్ట్రపతి రేసులో ఎవరెవరు?

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేయడంతో దేశంలో రెండో అత్యున్నత స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు జేడీయూ ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. అదే విధంగా ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు కూడా ఈ రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్టు ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. అయితే, ఇప్పుడు అనూహ్యంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరు కూడా రేసులోకి వచ్చింది. దీంతో ఈ పదవి చేపట్టబోయేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.

### ఓటర్లు వీరే

రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం 233 మంది రాజ్యసభ సభ్యులు (ప్రస్తుతం ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి), 12 మంది రాజ్య సభ నామినేటెడ్ సభ్యులు, 543 మంది లోక్‌సభ సభ్యులు (ప్రస్తుతం ఒక స్థానం ఖాళీగా ఉంది) మొత్తం 788 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. కానీ ఆరు ఖాళీలతో ప్రస్తుతం 782 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

(మొదటి తరువాయి)

దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టుకుంటున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి 'కాళేశ్వరం' నివేదిక

(మొదటి తరువాయి)

జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను కలిసి మంత్రులు పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సమర్పించారు. కాళేశ్వరం బ్యారేజీల్లో అవకతవకలు, అవినీతి, ఇతర అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేసిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు చైర్మెన్ ఘోష్ అందజేశారు. ఆ నివేదిక శుక్రవారం సీఎంకు చేరింది. ఈ సందర్భంగా నివేదికపై సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు సమగ్రంగా చర్చించారు.

### అధ్యయనానికి కమిటీ

కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి చర్యలకు సిఫారసు చేసేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో నీటిపారుదల శాఖ కార్యదర్శి, జీఏడీ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శిని సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి నియమించారు. పూర్తిస్థాయి పరిశీలన అనంతరం ఈ నెల 4న ప్రభుత్వానికి యాక్షన్ రిపోర్టును సమర్పిస్తారు. క్యాబినెట్‌లో ఈ విషయమై చర్చించి సారాంశాన్ని క్యాబినెట్‌కు తెలియజేశారు. అక్కడ మంత్రుల అభిప్రాయాలు, చట్టం, నీటిపారుదల శాఖ నిబంధనల మేరకు చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ షమీమ్ అక్తర్ నివేదికపై అధ్యయనం చేసిన అనంతరమే అసెంబ్లీలో బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపారు. ఇప్పుడు కాళేశ్వరం నివేదిక విషయంలోనూ రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించిన అనంతరం అసెంబ్లీలోనూ చర్చకు పెట్టే అవకాశం ఉంది. అప్పుడు నివేదికలోని సారాంశం ఆధారంగా ఐఏఎస్‌లతో కూడిన త్రిసభ్య కమిటీ చేసే సిఫారసులను చర్యల రూపంలోకి మార్చాలని ప్రభుత్వం భావిస్తున్నది.

### అన్ని రకాల వైఫల్యాలు

కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయనీ, దీనికి కిందిస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు పలువురు కారణమని పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో స్పష్టం చేసినట్టు తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టానుసారం ప్రాజెక్టు పనులు జరిగాయనీ, ఉన్నతస్థాయిలో వచ్చిన ఒత్తిడికి మార్గదర్శ కాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారని నివేదికలో తెలిపినట్టు సమాచారం. ఆర్థిక అవకతవకలు జరిగాయనీ, ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ నివేదికలో పేర్కొన్నట్టు తెలిసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగిందనే విషయాలను రికార్డుల ఆధారంగా ఎక్కడ, ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం.

### ఆ మేరకే చర్యలు

పీసీ ఘోష్ నివేదికను 650 పేజీలతో సమర్పించారు. ఇందులో ఘోష్ కమిషన్ అంశాల వారీగా బాధ్యులు ఎవరనే సంగతులను కూడా నివేదికలో పొందుపరిచినట్టు సమాచారం. ఒత్తిడికి లొంగి వ్యవస్థల నిబంధనల ప్రకారం కాకుండా వ్యక్తుల ఇష్టానుసారం కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలను నిర్మించారనీ, కనీస మార్గదర్శకాలను పట్టించుకోలేదని నివేదికలో పేర్కొన్నారనే ప్రచారం జలసౌధలో జరుగుతున్నది. ఇప్పటికే దాదాపు 40 మందికి పైగా అధికారులను గుర్తించారు. వాళ్లపై చర్యలు సైతం తీసుకున్నారు. ఇప్పుడిక పూర్తిస్థాయి చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఒకవేళ గత ప్రభుత్వంలోని కీలక నేతలను రేవంత్ సర్కారు కేసులు పెట్టి అరెస్ట్ చేస్తే, రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకునే అవకాశం కల్పిస్తున్నది.

# సాగర్ కెనరా బ్యాంకును తరలించొద్దు

(మొదటి తరువాయి)

ఈ విషయాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయంలో కూడా తెలియచేస్తూ ప్రస్తుతము కెనరా బ్యాంకు ఉన్న భవనాన్ని త్వరలోనే అప్పగిస్తామని తెలియజేసినట్లుగా తెలుస్తుంది. గత రెండు మూడు నెలల క్రితమే ఈ విషయం వెలుగులోకి వచ్చిన ఖాతాదారుల నుండి నిరసనలు రావడంతో ఆగిపోయింది. కాగా శుక్రవారం నాడు సాగర్ లోని కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియాలోకి తరలిస్తున్నట్టుగా బ్యాంకు బయట గోడలకు నోటీస్ బోర్డ్ ను అతికించారు. దీంతో బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలు చేయాలంటే సాగర్ నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హాలియాకు వెళ్లాలా అని ఆందోళన చెందుతున్నారు. వేల మంది ఖాతాదారులు ఉన్న నాగార్జునసాగర్ కెనరా బ్యాంకు ను వేరే ప్రాంతానికి తరలించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ బ్యాంకులో చుట్టుపక్కల ప్రాంతాల రైతులు, సాగర్లోని ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాతాదారులుగా ఉండి సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యాంకును తరలిస్తురని తెలుసుకొని ఆందోళన గురవుతున్నారు. సాగర్ నుండి కెనరా బ్యాంకును హాలియా కు తరలించడం కంటే హాలియా లోనే మరో కొత్త బ్రాంచ్ ని కెనరా బ్యాంక్ వారు ఏర్పాటు చేసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్న కెనరా బ్యాంకు ను సాగర్ నుంచి తరలించవద్దని స్థానిక ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లుగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

# గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ...
గత 10 సంవత్సరాలబి ర్ స్ పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు వనపర్తి నియోజకవర్గం లో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు
దాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు
వనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నికృష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారు



వనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారు నేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులు విశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ గంధం రాజశేఖర్, వెంకట్ రాములు యాదవ్,రంజిత్ కుమార్, వెంకటేష్ సాగర్ దయాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్,యాపార్ల రాం రెడ్డి, రమణ, సత్య రెడ్డి, రాములు యాదవ్, షకీల్, వేణు,లక్ష్మన్ వార్డ్ ఇంచార్జి లు మాజీ సర్పంచులు తాసిల్దారులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ

**-సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది**
**-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించలేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని,సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి,ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో చాలా కాలం తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తోందని తెలిపారు.సన్నవడ్లు పండించే రైతులం దరికీ బోనస్ ఇవ్వడంతో పాటు రెండు లక్షల రుణమాఫీ కూడా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి అలిసిపోయారే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు.కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు. ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు.కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ...ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని,ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ,కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు,ప్రజాప్రతినిధులు,రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

**-ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**
**-కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు నేతలు**



సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి
హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని, ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం ప్రిన్సిపల్ ఐలయ్య.

**-పేద విద్యార్థులకు వరం.. పాలిటెక్నిక్ కోర్సు**
**-పాలిటెక్నిక్ డిప్లొమా.. భవిష్యత్తుకు పునాది**
**-ఆగస్టు 11 వ తేదీ స్పాట్ సీట్ల కేటాయింపు**
**-సివిల్ ఇంజినీరింగ్: 24 సీట్లు ఎలక్ట్రికల్**
**-ఇంజినీరింగ్: 07 ఖాళీలు సీట్లు కు దరఖాస్తుల ఆహ్వానం**



నాగార్జునసాగర్ ఆగస్టు1 సామాజిక తెలంగాణ
నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటిగా పేరుగాంచిన నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ కోర్సుల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన తెలిపారు. సాంకేతిక విద్య కున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ఉద్యోగ పరంగా ఎంతో ప్రాముఖ్యత గాంచిన పాలిటెక్నిక్ సాంకేతిక విద్య నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తుకు మార్గదర్శనం చూపిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గల సివిల్ ఇంజినీరింగ్: 24 సీట్లు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్: 07ఖాళీలు సీట్లు కు దరఖాస్తుల ఆహ్వానం వీటి కోసం ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించిందని ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారు.ఈ సీట్ల కోసం ఇంటర్నల్ స్లైడింగ్ ప్రక్రియ ఆగస్టు 2వ తేదీ మరియు 3వ తేదీలలో నిర్వహించబడుతుంది. అనంతరం, ఆగస్టు 5వ తేదీ నుండి స్పాట్ అడ్మిషన్ దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయబడతాయి. ఆగస్టు 11వ తేదీ లోపు అడ్మిషన్ ప్రక్రియను పూర్తిచేయనున్నాము. గ్రామీణ విద్యార్థులకు వరం.. సాంకేతిక విద్యనాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల సివిల్, ఈఈఈ,కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సివిల్ ఇంజినీరింగ్: 24 సీట్లు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్: 07 సీట్లు ఖాళీలు ఉన్నాయి., కోర్సులు, అందుబాటులో ఉన్నాయి.గ్రామీణ పేద విద్యార్థులకు వరంగా మారింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన ల్యాబ్‌లు, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో విద్యాబోధన ఉండడంతో నాణ్యమైన విద్యకు బాటలు పడుతున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషిచేస్తున్నది. నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాల ఈ నేపథ్యంలో ఆధునిక టెక్నాలజీకి అనుకూలంగా, డిమాండ్ ఉన్న కోర్సులను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నది. నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థుల సంరక్షణతోపాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అధ్యాపకులకు. హాజరునమోదుకు బయోమెట్రిక్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. పాలిసెట్ రాసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అడ్మిషన్ విధానాన్ని వివరించేందుకు ప్రతి ఏటా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు.

# తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయండి



సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి
తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.బిడ్డ పుట్టిన తర్వాత 6 నెలల వరకు తల్లిపాలు ఖచ్చితంగా తాపాలని, తల్లిపాలు తాగిన బిడ్డ జీవితాంతం బలంగా ఆరోగ్యంగా ఉంటాడని కలెక్టర్ మహిళలకు విచారించారు. తల్లిపాలు తగిన వ్యక్తికి రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఎన్నో వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందుతాడని చెప్పారు. అందువల్ల పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లి పాలను తాపాలని సూచించారు.తల్లిపాల గొప్పతనాన్ని, తల్లిపాలు చేసే మేలును ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డ పుట్టాక గంట వ్యవధిలో ఖచ్చితంగా తల్లిపాలు తాపాలని, గంట లోపు వచ్చే పాలను ముర్రు పాలు అంటారని ముర్రు పాలు అమృతంతో సమానమని చెప్పారు. పాప పడుకున్నప్పుడు పాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాపవద్దని, బిడ్డకు పాలు ఏ విధంగా పట్టాలి అనేది డాక్టర్ డెమో చూపించారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి
పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం గ అధ్యక్షుడు తెలుగు జంగం నాగన్న సతిమణి రాములమ్మ శుక్రవారం తెల్లవారు జామున గుండెనొప్పితో మృతి చెందింది.
విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా మేఘన్న ఆత్మీయ భరోసా ద్వారా రూ 5000 తన పిఎం గోపాల్ ద్వారా మృతురాలి భర్త నాగన్న కు అందజేశారు
కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణయ్య, తిరుపతి, నిరంజన్, టైలర్ కుర్మయ్య, మాజీ ఎంపిటిసి బాలప్ప, సైదులు, డి కృష్ణయ్య, వెంకయ్య, రాములు, పెద్దమందడి నాగభూషణం, బుద్ధారం శేఖర్, నిలేందర్ తదితరులు పాల్గొన్నారు

# మీనాక్షి నటరాజన్ పాదయాత్రను విజయవంతం చేయాలి..

**బిసీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి..**



ఆర్మూర్,ఆగస్టు 01 (సామాజిక తెలంగాణ):
ఎఐసిసి రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆలూర్ నుంచి ఆర్మూర్ వరకు చేపడుతున్న పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి చెప్పారు.ఆర్మూర్ పట్టణంలోని సీడ్స్ కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ఈ పాదయాత్రలో వివరిస్తారన్నారు.10 కిలోమీటర్లు సాగే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాటు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ పాదయాత్రలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జులు, కార్పొరేషన్ల చైర్మన్లు,రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు.ఈ పాదయాత్రలో వివిధ వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకుంటారని చెప్పారు. కాబట్టి కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
ఆగస్టు, 2,శనివారం 2025

# చదరంగంలో విజేత విజయకుమార్



**జహీరాబాద్, సామజిక తెలంగాణ,ఆగస్టు 01:** జహీరాబాద్ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చింతల్ విజయ్ కుమార్ జిల్లా స్థాయిలో నిర్వహించిన చదరంగం పోటీలో విజేతగా నిలిచినందుకు గాను శుక్రవారం ఆ శాఖ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఒక ప్రముఖ సంస్థ నిర్వహించిన జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించగా విజయకుమార్ పోటీలో పాల్గొని విజేత గా నిలిచారు. చిన్ననాటి నుండి చదరంగం పట్ల ఆసక్తి ఉండడంతో తాను ఈ పోటీలో పాల్గొని విజయం సాధించినట్లు వివరించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమార్ విజేతగా నిలవడం పట్ల డిప్యూటీ ఇ ఇ లు జనార్ధన్ రావు, రాజ్యలక్ష్మి, సుజాత, ఎ ఇలు జానకిరామ్, శ్రీనివాస్, రవీందర్, లలిత, జగన్నాథ్, పాండు, కార్తీక్, తేజశ్రీ, శ్రీలత, అలేఖ్య, సాయి కృష్ణ, సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, అనిల్, గంగాధర్, చందన, లావణ్య, గిరి, శంకరయ్య, రామారావు, శంకర్, శివరాజ్, బషీర్, రఘు యెన్నం, జహీర్ తదితరులు ఉన్నారు

# సాగర్ కెనరా బ్యాంకును తరలించొద్దు

**-బ్యాంకు ఖాతాదారులు**




**నాగార్జునసాగర్,ఆగస్టు1సామాజిక తెలంగాణ** నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో ఉన్న కెనరా బ్యాంకును సాగర్ నుంచి తరలించవద్దని బ్యాంకు ఖాతాదారులు కోరుతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా నాగార్జునసాగర్ హిల్ కాలనిలో సాగర్ ప్రజలకే కాకుండా సాగర్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల, తండాల రైతులకు సేవలు అందించిన కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియా కు తరలించడానికి రంగం సిద్ధమైంది. ఈ విషయాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయంలో కూడా తెలియచేస్తూ ప్రస్తుతము కెనరా బ్యాంకు ఉన్న భవనాన్ని త్వరలోనే అప్పగిస్తామని తెలియజేసినట్లుగా తెలుస్తుంది. గత రెండు మూడు నెలల క్రితమే ఈ విషయం వెలుగులోకి వచ్చిన ఖాతాదారుల నుండి నిరసనలు రావడంతో ఆగిపోయింది. కాగా శుక్రవారం నాడు సాగర్ లోని కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియాలోకి తరలిస్తున్నట్టుగా బ్యాంకు బయట గోడలకు నోటీస్ బోర్డ్ ను అతికించారు. దీంతో బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలు చేయాలంటే సాగర్ నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హాలియాకు వెళ్లాలా అని ఆందోళన చెందుతున్నారు. వేల మంది ఖాతాదారులు ఉన్న నాగార్జునసాగర్ కెనరా బ్యాంకు ను వేరే ప్రాంతానికి తరలించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ బ్యాంకులో చుట్టుపక్కల ప్రాంతాల రైతులు, సాగర్లోని ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాతాదారులుగా ఉండి సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యాంకును తరలిస్తురని తెలుసుకొని ఆందోళన గురవుతున్నారు. సాగర్ నుండి కెనరా బ్యాంకును హాలియా కు తరలించడం కంటే హాలియా లోనే మరో కొత్త బ్రాంచ్ ని కెనరా బ్యాంక్ వారు ఏర్పాటు చేసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్న కెనరా బ్యాంకు ను సాగర్ నుంచి తరలించవద్దని స్థానిక ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లుగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

# వెటర్నరీ క్లినిక్‌లో కృషి సఖి లకు శిక్షణా కార్యక్రమం




**సామాజిక తెలంగాణ న్యూస్ చిన్న శంకరంపేట ఆగస్టు 1** సేహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకరంపేట మండలంలోని వెటర్నరీ దవాఖానలో డాక్టర్ మాలిక ఆధ్వర్యంలో కృషి సఖిల కోసం ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పశువుల ఆరోగ్యం మరియు పోషక నిర్వహణ, పాలు ఇచ్చే భాగం ఉదర మెరుగుదల, మరియు గర్భాశయ శుభ్రత వంటి కీలక అంశాలపై సమాచారాన్ని అందించారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని పశుపోషణ సహాయకుడు మరియు కృషి సఖి శ్రీ కె. రాఘవేందర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి సఖులు గ్రామస్థాయిలో మహిళల చేత పశుపోషణలో సాంకేతికతను చేర్చే వారిగా తీర్చిదిద్దాలన్నారు. ఈ శిక్షణ వాళ్లకు ఆ దిశగా మంచి పరిజ్ఞానం ఇస్తుంది అని తెలిపారు.డాక్టర్ మాలిక శిక్షణలో పాల్గొని పశువుల ఆరోగ్యం, పౌష్టికాహారం, గర్భాశయ శుభ్రత, మరియు పాలఉత్పత్తిని పెంచే విధానాలపై కృషి సఖులకు విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పించారు. ఆమె గ్రామీణ మహిళలు ఈ విషయాలపై అవగాహన పెంచుకుంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి వ్యవసాయ నిపుణుడు మనదీప్, మరియు ప్రాజెక్ట్ సమన్వయకర్త గౌతమ్ లు పాల్గొన్నారు,

# ఆగస్టు 1నుండి 9వరకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జిల్లాలో గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరుపండి.

**- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ**



**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు 1 సామాజిక తెలంగాణ):** ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని కోరుతూ ఈరోజు జిల్లా కేంద్రంలో గల సిపిఐ సిపిఎం న్యూడెమోక్రసీ ఆఫీసు లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం జరుపాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది, పేరుకి మాత్రం ఆదివాసీ దినోత్సవం జరుపాలని, ఆదివాసీలకు అన్నిరకాలుగా అండగా ఉంటున్నామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు ఆదివాసీల హాక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ దేశానికి మూలవాసులైన ఆదివాసీల సాంప్రదాయాలు, సంస్కృతులు వేరుగా ఉంటాయి. వేల సంవత్సరాలుగా అడవులలో భయంకరమైన క్రూర మృగాల మధ్యన జీవనం సాగిస్తు కొండలలో, కోణలలో పొడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసీలను అడవులనుండి వెళ్లగొట్టే కుట్రలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో 46రకాలకు పైగా ఖనిజ సంపదలు ఉన్నాయి,ఈ ఖనిజ సంపదను బడావ్యాపారాస్తులకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం అడవులనుండి వెళ్ళగొట్టే కుట్రలు చేస్తుంది. అందులో భాగంగానే ఆదివాసీలకు అండగా ఉన్న విప్లవకారుల ను నక్సలైట్ల పేరుతో భూటకపు ఎన్ కౌంటర్ లో పాలక వర్గాలు కాల్చి చంపుతున్నారని అన్నారు. అందుకే ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, ఆదివాసీల హక్కుల రక్షణకై ఆదివాసీల ఐఖ్యంగా ఉద్యమించాలని, అందులో భాగంగానే ఆగస్టు 1నుండి 9వరకు జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు SK. మదార్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, సట్ల యాకయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు బాలు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు**





**భువనగిరి ఆగస్ట్ 1 సామాజిక తెలంగాణ** భూమికోసం, భుక్తి కోసం,పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం రాచరిక వ్యవస్థకు,ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా బక్క చిక్కిన పేదలను ఒక్కటి చేసి వారి చేత,బంధుకూలు పట్టించి సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నడిచిన పోరాట యోధుడు,వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన భూ పోరాటాల దిక్సూచి కామ్రేడ్ కాచం,కృష్ణమూర్తి 19వ వర్ధంతి స్ఫూర్తితో పేదలు,వ్యవసాయ కూలీలు మరోసారి భూ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి.జహంగీర్ పిలుపునిచ్చినారు. శుక్రవారం,సుందరయ్య భవన్,భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పిం చడం జరిగింది.అనంతరం భూ భారతి - భూ సమస్యలను పరిష్కరిస్తుందా " అనే అంశంపై చర్చా వేదిక కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జహంగీర్ పాల్గొని మాట్లా డుతూ ఆనాడు వెట్టి చాకిరికి దోపిడికి,బానిస విధానానికి ఆత్మగౌరవ పోరాటాలు,భూమి బుక్తి విముక్తి పోరాటాలు నిర్వహిస్తే ప్రజలు నేటి వరకు స్వేచ్ఛగా జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు.కానీ దేశంలో అధికారంలో చేపట్టిన బిజెపి గత పది సంవత్సరాల్లో అనేక చట్టాలను మారుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ స్ఫూర్తినే దెబ్బ తీయాలనె కుట్రలు చేస్తున్న దని విమర్శించారు.భారత దేశాన్ని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేసి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే పోరాటాలు నిర్వహించి తమ హక్కులను సాధించుకుం టామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమం లోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా,ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐలు జిల్లా,అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ: 01 ఆగస్టు** జనరహిత పాదయాత్రకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు టి పిసిసి అధ్యక్షుడు (ఎమ్మెల్సీ) మహేష్ కుమార్ గౌడ్ చేపట్టిన మొదటి విడత “జనహిత” పాదయాత్ర శ్రమదానం కార్యక్రమం రంగారెడ్డి జిల్లా పరిగిలో ప్రారంభమై ఖానాపూర్ వరకు పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు కొనసాగనున్నాయి. పాదయాత్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విత్రృతంగా తీసుకు వెళ్లడం జరుగుతున్న సందర్భంగా శుక్రవారం ఆందోల్ నియోజకవర్గం లోని సంగుపేట గ్రామానికి పాదయాత్ర చేరుకున్న వేళ పాదయాత్రలో పాల్గొనేందుకు పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక మంజీరా గార్డెన్ నుండి భారీ కాన్వాయ్ తో సంగుపేట గ్రామానికి బయలుదేరారు ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళా ఉద్యోగుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**-మహిళా వేధింపులపై డయల్ 100, షిటీమ్ పోలీస్ 8712686056 కు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి**

**-ఎస్పి నర్సింహా**




**సూర్యాపేట ప్రతినిధి: ఆగస్టు 01, (సామాజిక తెలంగాణ)** పని ప్రదేశంలో, ఉద్యోగం చేసే చోట మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నరసింహా ఐపిఎస్ గారు హెచ్చరించారు, పని చేసే చోట మహిళలకు భద్రత, భరోసా కల్పించడం అందరి బాధ్యత, మహిళలను గౌరవించడం మన సంప్రదాయం, వారి ఎదుగుదలగు తోడ్పాటు ఇవ్వాలి, మహిళా సాధికారిత సమాజానికి మంచిది అని ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు, కాలం, సమయం లెక్కచేయక పని చేస్తున్నారు అన్నారు. కుటుంబాన్ని పిల్లలను సరిదిద్దవంలో తల్లిగా మహిళా తన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నది, అలాంటి మహిళా సమాజంలో ఏదోరకంగా వేధింపులకు గురవుతూనే ఉన్నది అన్నారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది అన్నారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంక్ లు, మార్కెట్ లు, ప్రభుత్వ ప్రవేటు సంస్థలు, ఫ్యాక్టరీలు, కూలీ ప్రదేశాలు ఇలా ఎక్కడైనా మహిళా పని చేసేచోట మహిళలను వేధించిన, ఇబ్బందులకు గురి చేసిన, అపహస్యం చేసినా, కించపరిచినా చట్టపరంగా చర్యలు ఉంటాయి అన్నారు. వేధింపులకు సంభందించి డయల్ 100 కు, జిల్లా షిటీమ్ పోలీస్ 8712686056 నంబర్ కు ఫిర్యాదు చేయాలి అన్నారు.

# రైతాంగ పోరాట గళం పాట విడుదల..




**ఆర్మూర్,ఆగస్టు 01 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ పట్టణంలో సీడ్స్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనంతరం రైతాంగ పోరాట గళం పాటను రైతు జేఏసీ ఆధ్వర్యంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి చేతుల మీదుగా పాటను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఎర్ర జొన్నలు పసుపు బోర్డు పోరాటంలో పాల్గొన్న రైతులందరికీ కేసులు ఎత్తివేయాలి.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎర్రజొన్న కొనుగోలు చేస్తారని హామీ ఇచ్చి మోసం చేసిందని,ఎర్ర జొన్నలు కొనిపించే బాధ్యత రైతాంగ పోరాట నాయకుడిగా అన్వేష్ రెడ్డి పై ఉందనివి ప్రభాకర్ అన్నారు.ఈ కార్యక్రమానికి జేఏసీ కన్వీనర్ లింగారెడ్డి అధ్యక్షత వహించారు.ఈర్గల సుమన్‌రచించి గానం చేసిన రైతాంగ పోరాటగలం పాటను రైతు ఐక్యకారచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి,జేఏసీ కన్వీనర్ వి.ప్రభాకర్ నిజామాబాద్, ఆర్మూర్,జగిత్యాల రైతు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి జేఏసీ నాయకులు వి .ప్రభాకర్ మాట్లాడుతూ..ఎన్నో ఏళ్లుగా రైతులు పోరాటాలు చేసి పోలీసు దెబ్బలను ఓర్చుకొని అక్రమ కేసులను,జైలు జీవితం ఎదిరించి ఎర్రజొన్నల మద్దతు ధరకు,పసుపు బోర్డు సాధనకై పోరాటం చేశారు. దశాబ్దాలుగా ఈ ఉద్యమాన్ని తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఆర్మూర్ వైపు చూసేలా ఉద్యమాన్ని ఉధృతం చేశారు.కష్టాలను, నష్టాలను భరించి ఏకతాటిపై వచ్చి అన్ని పార్టీలు తమ ఎజెండాలను,జెండాలను పక్కకు పెట్టి ఉద్యమంలో నడిచారు.అన్ని కష్టాలను అన్ని బాధలను అదిగమించుకొని పోరాటాలను కొనసాగించారు. ఆ పోరాటాలను గుర్తుచేస్తూ కామ్రేడ్ సుమన్ తన మదిలోని భావాలను ఆర్మూర్ రైతన్న పోరాటాల గుర్తులను తన రచన రూపంలో పాటగా మలిచి పాడి ఈరోజు మన ముందుకు ఆవిష్కరణకు తీసుకొచ్చారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తూ రైతంగ ఉద్యమాలను ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకోవాలని వారు తెలియజేశారు.వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు గొప్ప చెప్పే కేంద్ర ప్రభుత్వ కుక్కలను ఎదిరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా వి.ప్రభాకర్ మాట్లాడుతూ రైతన్నల పైన పెట్టినటువంటి కేసులను ఎత్తివేసే విధంగా అన్వేష్ రెడ్డి చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు రైతుల మీద ఉన్న కేసులను ఎత్తివేస్తామని చెప్పారని ఆ మాటను వారు గుర్తు చేస్తూ అన్వేష్ రెడ్డి చొరవ చూపించాలని వారు తెలిపారు.ఈ పాటలు ప్రధాన పాత్ర పోషించిన వారు మంథని నవీన్ రెడ్డి,డైరెక్టర్ చిట్టిబాబు,డిఓపి సంజీవ్ నటించిన వారు సూరిబాబు,అనిల్ కుమార్,నిఖిల్,నరేందర్ మంథని గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు,మంథని గంగారం,బి.దేవారం,బి.కిషన్, ఆకుల గంగారం, రాజన్న,జగిత్యాల రైతు ఐక్యవేదిక నాయకులు తిరుపతి రెడ్డి,నారాయణ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ భారత్,దుర్గాప్రసాద్ రాజా రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్

-యాపర్ల జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతూ నేడు ఉద్యోగ విరమణ సన్మాన గ్రహీత....

-గౌరవ శ్రీ పలుస శంకర్ గౌడ్



**సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి**
జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు ని సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన.తూడి మేఘ రెడ్డి వనపర్తి శాసనసభ్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ వారితో పాటు ఉపాధ్యాయ సంఘాల సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పూర్వపు వివిధ స్థాయిలలో ఉద్యోగ విరమణ పొందిన సభ్యులు ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

-ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి

-నడ్డి బాలరాజ్ యాదవ్

-దేవరకొండ నియోజకవర్గం గోపాల మిత్రుల మైత్రిల సూపర్వైజర్



**చింతపల్లి ఆగస్టు 01(సామాజిక తెలంగాణ)**
దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ నియోజకవర్గం గోపాలమిత్రుల మరియు మైత్రిల సూపర్వైజర్ నడ్డి బాలరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి అని ఆయన అన్నారు. సాయిబాబా దేవాలయంలో ఉన్న గోశాలను సందర్శించి గోశాలలో ఉన్నటువంటి పశువులకి వాటి దూడలకి సకాలంలో డివైర్మింగ్ చేసి మరింత గోశాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ అర్చకుడి తో నడ్డి బాలరాజ్ యాదవ్ ని శాలువాతో సాయిబాబా చిత్రపటంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుర్మపల్లి క్లస్టర్ మైత్రి ఆరెకంటి మురళి,వింజమూరు గ్రామం క్లస్టర్ జర్పుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ కౌన్సిల్ ఎస్ ఆర్ నగర్ లో మొదలైన చెస్ క్యారమ్స్ జనరల్ నాలెడ్జి ఆటల పోటీలు



**ఆగస్టు 1 ఎస్ ఆర్ నగర్ సామాజిక తెలంగాణ**
సీనియర్ సిటిజన్ కౌన్సిల్ ఎస్ ఆర్ నగర్ లో ఆగస్టు 15 ఇండిపెండెన్స్ డే పురస్కరించుకొని వయోవృద్ధులకు ఆగస్టు ఒకటి నుంచి ఆటల పోటీలను కౌన్సిల్ ప్రెసిడెంట్ భరత్ ప్రసాద్ దుబే ప్రారంభించారు ఈ ఆటల పోటీలలో వయోవృద్ధులు అందరూ పాల్గొనవచ్చు అని ఇందులో చెస్ క్యారమ్స్ జనరల్ నాలెడ్జి మొదలగు గేమ్స్ ఉంటాయని ఆగస్టు 1 నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తామని ఇందులో గెలిచిన విజేతలకు ఆగస్టు15 వ తేదీనాడు బహుమతులను అందజేస్తామని గెలుపోటములు సహజమని అందరూ సంతోషంగా కౌన్సిల్లో ఉండాలని సంతోష వ్యతిపరిచారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ జై కృష్ణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ డి అనంతరెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ జె ప్రసాద్ , జాయింట్ సెక్రెటరీ ఈ శంకర్ , ట్రెజరర్ కె రామలింగం తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై .నరోత్తం



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి ఆగస్టు 1**
జహీరాబాద్ పట్టణంలోని ఎస్. వి .కన్వెన్షన్ లో జరిగిన జహీరాబాద్ మండలం రాయిపల్లి .డి.. గ్రామం అమృతరావ్ సుకన్యల కుమారుని వివాహ వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ వివాహ వేడుకల్లో మాజీ జెడ్పిటిసి ఏసురత్నం ,విజయ్ ,చంగల్ జైపాల్ ,షాహిద్ పటేల్, ఎం. సునీల్ ,శివకుమార్ ,అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం ఎంపీడీవో గా సలీం బాధ్యతలు.



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ సలీం. మండల స్పెషల్ ఆఫీసర్ బి.నారాయణ,ఇంచార్జ్ ఎంపిడిఓ వి రామకృష్ణ ఆఫీస్ సిబ్బంది, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు,ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ టౌన్ నూతన సిఐగా పి వెంకట్ రెడ్డి





**దేవరకొండ /సామాజిక తెలంగాణ/ ఆగస్టు 1**
దేవరకొండ పట్టణం నూతన సిఐగా పి వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం సిఐ పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలు అందుకు సహకరించాలని సిఐ వెంకటరెడ్డి అన్నారు. బస్టాండు నుండి మీనాక్షి హెూటల్ వరకు ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంవల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయని తప్పకుండా ఆ సమస్యలను ప్రజల సహకారంతో కచ్చితంగా ట్రాఫిక్ సమస్యను లేకుండా చూస్తామని, ప్రజలు తమ సమస్యలపై పోలీస్ స్టేషన్ వస్తే వారి సమస్యలను కూడా పరిష్కారం చేస్తామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవరకొండ టౌన్ సిఐ పి వెంకట్ రెడ్డి అన్నారు.

## వరలక్ష్మీ వ్రతం కోసం తనిష్క్ లో కొత్త కలెక్షన్స్




**ఎల్బీనగర్,సామాజిక తెలంగాణ:**
శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మి అమ్మవారిని పూజించడం వల్ల సంతోషం, సంపాద, సుఖం లభిస్తుంది. దీంతో నగరంలో పలు జువెలరీ సంస్థలు ప్రత్యేక ఆఫర్లతో ముందుకొస్తున్నాయి. ఎల్బీనగర్లోని,వనస్థలిపురం తనిష్క్ జ్యువలరీ షోరూంలో వరమహాలక్ష్మి వ్రతం సందర్భంగా 'సమృద్ధి' కలెక్షన్ పేరుతో కొత్త ఆభరణాలను శుక్రవారం ఘనంగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ వాసుదేవరావు మాట్లాడుతూ పండుగ సంతోషాన్ని మరింత పెంచడానికి, తనిష్క్ ఇప్పుడు బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ. 450 వరకు తగ్గింపును మరియు వజ్రాల ఆభరణాల విలువపై 20% వరకు తగ్గింపును అందిస్తుందన్నారు.ఈ సీజన్లో అద్భుతమైన డిజైన్ల వైభవాన్ని ఆస్వాదించటానికి కస్టమర్లు తనిష్క్ గోల్డ్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాము కూడా పొందవచ్చు అని తెలిపారు. ఈ ఆఫర్లు ఆగస్టు 7 నుండి 10 వరకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని అన్ని తనిష్క్ స్టోర్లలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వేంకటేశం చేతుల మీదుగా పూసల సంఘం నుండి ఆర్థిక సాయం



**సామాజిక తెలంగాణ ఆగష్టు 01 సిద్దిపేట జిల్లా కోహెడ మండల న్యూస్ కవరేజ్//-**
అనారోగ్యంతో హాస్పిటల్స్ లో చేరి చికిత్స పొంది డిఛ్చార్జి అయి ఇంటికి వచ్చిన పూసల కుల కుటుంబాలకు ముగ్గురికి ఒక్కొక్కరికి 5000/-వేల చొప్పున కోహెడ మండల పూసల సంఘం నుండి 15,000/-వేల రూ"ల ఆర్థిక చేయూత సంఘం సభ్యులతో కలిసి అందజేసిన సిద్దిపేట జిల్లా పూసల సంఘం అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశంకోహెడ మండల పూసల సంఘం సభ్యుల కుటుంబాల్లో హాస్పిటల్ లో అడ్మిట్ అయి చికిత్స పొంది డిఛ్చార్జి అయి ఇంటికి వచ్చిన బస్వాపూర్ గ్రామానికి చెందిన తుపాకుల సాయి చరణ్-సాగర్ కు 5000/-వేలు/ కోహెడ కు చెందిన ఖమ్మం రాజవ్వసత్యనారాయణ కు 5000/-వేలు/ తుపాకుల నరేష్ కు 5000/-వేలు/ మండల పూసల సంఘం నుండి ఆర్థిక సహకారం ఈరోజున సంఘం భవనంలో సంఘం నాయకులు అందించారు

ఈ కార్యక్రమంలో మండల సంఘం ఉపాధ్యక్షుడు చేను తిరుపతి, ప్రధానకార్యదర్శి ఖమ్మం తిరుపతి, కోశాధికారి సుంకరి రవి, సంఘం నాయకులు ఖమ్మం రమేష్, సతీష్, తుపాకుల నర్సయ్య, లక్ష్మణ్, ఖమ్మం రాజు,శ్రీనివాస్, చేను సంపత్,ముద్రకోల లింగం, రాజు, సంతు,తిరుపతి, పొదిల ఆంజనేయులు, పట్టేం రాజు, సంపత్,ఖమ్మం నరేష్, సాంబశివ, తుపాకుల రవి, రాజమౌళి,నరేష్, కోనేటి రమేష్, సతీష్,గుంటిపల్లి సుధాకర్, తదితరులున్నారు

## నూతన మహిళా సమైక్య ఏపీఎంగా రాములు



**సామాజిక తెలంగాణ న్యూస్ ఆగస్టు 1**
చిన్న శంకరంపేట మండల మహిళా సమైక్య ఏపీఎంగా నూతనంగా రాములు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ పనిచేసే ఏపిఎం లక్ష్మీనారాయణ బదిలీపై కొల్చారం వెళ్లారు, నూతనంగా వచ్చిన ఏపిఎం రాములు రామాయంపేట డిఆర్డిఏ అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహించారు, నూతనంగా వచ్చిన ఏపీఎం కు మహిళా సమైక్య సంఘాల సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు

## దేవరకొండ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన పి వెంకట్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు




**దేవరకొండ /సామాజిక తెలంగాణ/ ఆగస్టు 1**

దేవరకొండ పట్టణం నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన పి వెంకట్ రెడ్డికి బిజెపి పట్టణ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై దృష్టి పెట్టాలని బిజెపి నాయకులు సిఐ వెంకట్ రెడ్డికి తెలియజేశారు. తమ సమస్యలపై పోలీస్టేషన్కు వచ్చిన ప్రజలకు సమస్యలు పరిష్కారం చేసి న్యాయం చేసి పంపిస్తామని సిఐ వెంకట్ రెడ్డి అన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన యూత్ సభ్యులు

**(సామాజిక తెలంగాణ) ఆగస్టు01.**





నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో టీకాయి బాలేష్ కూతురు వైద్య ఖర్చు నిమిత్తం ఇజ్రాయిల్ వేల్పూర్ ఫౌండేషన్ మరియు ఇజ్రాయిల్ నాకు కొంత మంది మిత్రుల సాయంతో 75000/-రూపాయలు బాలిష్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. మరియు వేల్పూర్ మండల కేంద్రంలో చెందిన వీర సావర్కర్ యూత్ తరపున 20వేల ఆర్థిక సహాయాన్ని పాప వైద్య ఖర్చులకోసం అందజేయడం జరిగింది. పాప వైద్యం కోసం ఆర్థిక సాయం చేసిన వారికి టీకాయి బాలేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్ ఫౌండేషన్ సభ్యులు. వీర సావర్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి యూరియా కేటాయింపులో కోత పెట్టిన కేంద్రం ప్రభుత్వం

- ఆందోళనలో రైతన్నలు
- ప్రభుత్వాలు తక్షణమే యూరియా సరఫరా చేయాలి




**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు**

మంద పవన్, సిపిఐ జిల్లా కార్యదర్శి,సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రావాలసిన యూరియా కోట తగ్గడం వల్ల రైతులు యూరియా కొరతతో ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వాలు తక్షణమే యూరియా కొరత లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ చేశారు...శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ, మండల, పట్టణ కార్యదర్శుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా విరామం తర్వాత రాష్ట్రంలో పడుతున్న వర్షాలను చూసి వ్యవసాయ పనులను వేగవంతం చేయాలని ఆశపడుతున్న రైతులను యూరియా కొరత తీవ్ర నిరాశలోకి నెట్టివేసిందని వారిని ఆందోళన గురి చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన యూరియా కోట తగ్గించడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఆయన అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రావాల్సిన యూరియా విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు..కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియాను తక్షణమే సరఫరా చేయాలని ఆయన హెచ్చరించారు.. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందాల్సిన అన్ని ఎరువులను నిబంధనలకు లేకుండా వారికి ఉన్న వ్యవసాయ భూమిని బట్టి అందించాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు..ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అన్యాయం జరిగినటువంటి నిజమైన అర్హులను గుర్తించి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లను కట్టించి అర్హులను ఆదుకోవాలని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వ తీరుపై భారత కమ్యూనిస్టు పార్టీగా నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్నామని గ్రామ గ్రామాన పార్టీ నిర్మాణం, పార్టీ బలోపేతం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని,ఎన్నికల్లో గెలిచిన,ఓడిన ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి,జాగీర్ సత్యనారాయణ, ఎడల వనేశ్, అందె అశోక్, కొమ్ముల భాస్కర్,జేరిపోతుల జనార్ధన్, కనుకుంట్ల శంకర్,పిల్లి రజిని,మరియు ఆయా మండలాల కార్యదర్శులు బోనగిరి రూపేష్, వేల్పుల శ్రీనివాస్, గజభీంకార్ బన్సీలాల్,శివలింగ కృష్ణ, మిట్టపల్లి సుధాకర్,ఆది రంగారెడ్డి,కూడిక్యాల బాలమోహన్,జంగిడి యాదగిరి, బంక రాజయ్య, స్వర్గం రాజేశం, రామగళ్ళ నరేష్, తదితరులు ఉన్నారు..

## చేనేత భరోసా అందరికీ ఇవ్వాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్

**నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం వినతి పత్రం అందజేయడం జరిగింది**



**నకిరేకల్ ఆగస్టు 1 సామాజిక తెలంగాణ న్యూస్.....**

ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం ప్రవేశపెట్టిన చేనేత భరోసా పథకంను జియో ట్యాగ్ కలిగి త్రిఫ్ట్ పథకంలో ఉన్న ప్రతి ఒక్క చేనేత కార్మికునికి షరతులు లేకుండా అమలు చేయాలని,పవర్ లూమ్ రుణమాఫీని కూడా వెంటనే అమలు చేయాలని మరియు వివిధ చేనేత సమస్యలపై నకిరేకల్ శాసనసభ సభ్యులు శ్రీ వేముల వీరేశం గారిని ఈరోజు కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం కార్యదర్శి గంజి మురళీధర్ గారు నకిరేకల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి లక్ష్మీ నరసయ్య ,రావిరాల మల్లయ్య , నామని ప్రభాకర్, చెరుపల్లి రఘుపతి, చిటిప్రోలు యాదగిరి, పున్న నాగార్జున గారు తదితరులు పాల్గొన్నారు.

# లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ పైన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో ఫిర్యాదు

**- బీఎస్పీ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్...**




**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**

బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ హైదరాబాదులోని సుల్తాన్ బజార్ లో గల తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ లో సిద్దిపేట పట్టణంలోని లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ లైసెన్సు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కౌన్సిలింగ్ చైర్మన్ కు ఫిర్యాదు చేయగా ప్రైవేట్ ఆసుపత్రి లో సరైన వైద్యం అందించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న లోహిత్ సాయి హాస్పిటల్ పైన ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో జిల్లా కలెక్టర్ కు డీఎంహెచ్ఓ కు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. తక్షణమే అతని యొక్క లైసెన్స్ క్యాన్సిల్ చేయాలని ఈ సందర్భంగా మెడికల్ కౌన్సిల్ విన్నవించడం జరిగింది. జూలై 11న సిద్దిపేట పట్టణానికి చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి హాస్పిటల్ కు కడుపు నొస్తుందని నడుచుకుంటూ వస్తే అతనికి అపెండెక్స్ ఆపరేషన్ చేయాలని ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకుని వెళ్లి ఎమర్జెన్సీ ఉందని హైదరాబాద్ కు తీసుకెళ్లాలని లోహిత్ సాయి హాస్పిటల్ యజమాన్యం చెప్పడం తో హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడి ఆసుపత్రి యజమాన్యం అతనికి ఓవర్డోస్ అనస్థీషియా ఇవ్వడం వలన చనిపోయాడని వారు తెలిపారు. దీన్ని కప్పిపుచ్చుకోవడానికి లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ రావు అక్కడి వైద్యులతో ఇక్కడే చనిపోయాడని చెప్పాలని వారితో ఒప్పందం కుదుర్చుకుందామని హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ కు వెళ్తే అక్కడి వైద్యులు ససేమిరా అనడంతో చేసేదేమీ లేక వెను తిరిగాడు. ఇలాంటి దారుణాలు ఈ హాస్పిటల్లో ఎన్ని జరిగినా బాధితులు ఏం చేయాలో తెలియక లబోదిబో అంటున్నారు. తక్షణమే అతనికి లైసెన్సు ను క్యాన్సల్ చేసి హాస్పిటలను సీజ్ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. లేదంటే దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా పుల్లూరు ఉమేష్ హెచ్చరించాడు.

## బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ & స్థానిక కాంగ్రెస్ నేత బచ్చుపల్లి గంగాధర్ పుట్టినరోజు

**సందర్భంగా నకిరేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు వృద్ధాశ్రమంలో పేషేంట్లకు పండ్లు & బ్రేడ్ అందజేసిన స్థానిక కాంగ్రెస్ పార్టి నాయకులు.**





**నకిరేకల్ ఆగస్టు 1 (సామాజిక తెలంగాణ దినపత్రిక)**

(ఈకార్యక్రమంలో)పాస్ డైరెక్టర్ గొడ్డేటి సైదులు యాదవ్ మార్కెట్ డైరెక్టర్ బొల్లెద్దు లక్ష్మయ్ బి జి ఆర్ ఫౌండేషన్ సభ్యులు బచ్చుపల్లి రామాలింగారావు పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు పూల శ్రీకాంత్ ,మంగళపల్లి మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ ,మాజీ smc చైర్మన్ గునగంటి సురేష్ గౌడ్ ,పాలేం మాజీ ఉపసర్పంచ్ పక్కీరు మల్లారెడ్డి ,మాజీ వార్డు సభ్యులు పెరుమాళ్ళ నాగయ్య ,mrps నాయకులు నకిరేకంటి అంజయ్య ,బచ్చుపల్లి పెద్ద వెంకట్రావు బచ్చుపల్లి మునెందర్ రావుగారు, గాధరి రాఘవులు చింతల వీరయ్య గారు,కందికంటి రమేష్ ,కొప్పుల వెంకన్న ,చింతల లింగయ్య తుమ్మల నాగేష్ పూల సుధాకర్ కందికంటి జానయ్య ,జాల కోటిలింగం ,సిరగోని సైదులు గారు,చింతల ఉపేందర్ దుబ్బాక శ్రీను కందికంటి సైదులు ,పూల సతీష్ గాదరి రవీందర్ గారు,దుబ్బాక సుమన్ తుమ్

# శాలిగౌరారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- -నాలుగు గ్రామపంచాయతీలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం
- -80 లక్షల రూపాయలతో నిర్మించిన భవనం గోడౌన్ల ప్రారంభోత్సవం
- -మండల కేంద్రంలో రేషన్ కార్డ్ ల పంపిణీ కార్యక్రమం



**శాలిగౌరారం ఆగస్టు1( సామాజిక తెలంగాణ)**

శుక్రవారం మండలంలోని రామంజపురం, తక్కెళ్ళపహాడ్, జాలోని గూడెం గ్రామాలలో ఇటీవలే పూర్తిచేసిన సిసి రోడ్లన్నీ ప్రారంభించారు. మండల కేంద్రంలో 80 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక సహకార సంఘం భవనం,గోడౌన్ ను ప్రారంభించారు.అనంతరం శాలిగౌరారం మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గా గెలుపొందిన తక్కువ కాలం లోనే నియోజకవర్గం వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.రైతన్న లకు రుణమాఫీ.రైతు భరోసా,అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులను మంజూరు చేశామని అన్నారు. అనంతరం అంబారిపేట 20 లక్షల రూపాయలతో నిర్మించబోయే నూతన గ్రామ పంచాయతీ శిలా పలకాన్ని ప్రారంభించారు. అనంతరం వెనుకబడిన మా ప్రాంతానికి గతంలో బస్సు సౌకర్యం ఉండేదని,ఇప్పుడు బస్సు రాకపోవడంతో సామాన్య ప్రజలమైన మేము, మా ఊరి విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే సామేల్ నల్గొండ డిపో మేనేజర్ తో మాట్లాడి నకిరేకల్ నుంచి అంబారిపేటకు బస్సు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి వో యానాల అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,తహసిల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, ఫ్యాక్స్ చైర్మన్,వైస్ చైర్మన్ లు తాళ్లూరి మురళి, నరిగే నర్సింహా,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు సమరం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, బండపల్లి కొమరయ్య, చింత ధనుంజయ, గూని వెంకటయ్య, భూపతి వెంకన్న, నోముల జనార్దన్, వేముల గోపినాథ్, బోడ అరుణ్ కుమార్,బొల్లికొండ గణేష్, నోముల రవి,సంకటి లింగయ్య,వాగోటి శంకర్,సంకటి కిషోర్,షేక్ జహంగీర్,నూక కిషోర్,జమ్ము అశోక్,కడారి అంజయ్య,బంటు బీరప్ప,కోక సాయికుమార్,ఎర్ర సుధాకర్,నల్లగొండ శ్రీను,మొగుళ్ల శీను,లోడే సత్తయ్య,డి. టీ వరప్రసాద్,ఆర్ ఐ లు అజారుద్దీన్,రఫీ,పాక్స్ డైరెక్టర్ లు,తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి కి ఘన సన్మానం





**-ఉపాధ్యాయుడు పాఠాలు నేర్పిన విద్యార్థి ఉన్నతమైన స్థాయిలో నిలిచినప్పుడు ఆ గురువుకు ఎంతో ఆనందం... డీఈఓ బిక్షపతి**

**మాడ్గులపల్లి/ నల్గొండ/ ఆగస్టు 01:(సామాజిక తెలంగాణ):-** మాడుగులపల్లి మండలం లోని కనేకల్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తు శుక్రవారం రోజు పదవి విరమణ పొందిన నన్నూరి నాగిరెడ్డి ని డీఈవో బిక్షపతి, ఎంఈఓ సిహెచ్ వెంకటమ్మ, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షుడు మద్దిరాల నిరంజన్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం అతనికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు పాఠశాల కమిటీ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమక్షంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి మాట్లాడుతూ తన 33ఏళ్ల సర్వీసులు తన సతీమణి



విమల సహకారంతో అత్యుత్తమ సేవలందించానాని పాఠశాల అభివృద్ధి చేయడమే కాకుండా పిల్లల సంఖ్యను పెంచేందుకు ఎంతగానో కృషి చేశానాని అని అన్నారు. నేను పాఠాలు నేర్పిన విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో ఉన్న వారిని చూసినప్పుడు నాకు ఎంతో గర్వంగా ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు. గురువుగా నేను చదువు నేర్పిన పిల్లలు మంచి స్థాయిలో ఉండాలని ఆశిస్తానని అన్నారు. అనంతరం టి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వారు ఉపాధ్యాయుల సమస్యల పై అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు వారి యొక్క సమస్యలు పరిష్కరించే అందుకోసం ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు. స్థానిక ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ యొక్క జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ కు మాలిక వసతులు కల్పించినందుకు, ఈ యొక్క పాఠశాల అభివృద్ధికి కృషి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. డిఇఓ బిక్షపతి మాట్లాడుతూ అతను పదవి విరమణ అనంతరం కూడా విద్యారంగనికి వారి యొక్క సేవలు అందించాలని వారు కోరారు. అతను ఉపాధ్యాయునిగా పిల్లల పట్ల చూపిన శ్రద్ధను వారు పాఠశాలకు చేసినటువంటి కృషిని మరువలేనిదని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అరుంధతి, వెంకటమ్మ, కార్లో, ఎం.లక్ష్మి, కృష్ణ కౌండిన్య, లక్ష్మారెడ్డి, వినోద్ కుమార్, పద్మావతి, ప్రభుదాసు, అరుణకుమారి, అంజయ్య, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మారయ్య, సరస్వతి, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎస్టీఎఫ్ఐ రజతోత్సవ పతాకావిష్కరణ....



**ఏన్కూర్ సామాజిక తెలంగాణ** ఏన్కూర్ స్థానిక మండల కేంద్రంలో ఎస్టిఎఫ్ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) రజతోత్సవాల సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని టియస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాఘవరావు ఎగురవేశారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలని, నూతన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయాలని, ఆదాయ పన్ను స్లాబు రేట్లు సవరించాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్.టి.ఎఫ్.ఐ మహాసభల పోస్టర్లను మండల ఉపాధ్యక్షులు జర్పుల పుల్లయ్య చేతుల మీద ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్,మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీదేవి, జె.పుల్లయ్య,యుటిఎఫ్ నాయకులు వర్జినియా, హతిరాం,సింగ్యా,సునీల్ వర్మ,గోపాల్,వీరయ్య, శంకర్రావు,ఎం. నాగేశ్వరరావు, నరసింహారావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదమై ట్రాక్టర్ తో పత్తి పంట ధ్వంసం...





**కారేపల్లి సామాజిక తెలంగాణ** కారేపల్లి మండలంలో గోవింద్‌తండాలో భూమి వివాదమై ట్రాక్టర్ తో పత్తిపంటను ధ్వంసం చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం గోవింద్‌తండా కు చెందిన బర్మావత్ భద్రు, బర్మావత్ రాందాస్ లు వరసకు సోదరులు 1998 సంవత్సరంలో బర్మావత్ భద్రు తనకు ఉన్న రెండు ఎకరాలలో కుటుంబ అవసరాలకు ఒక ఎకరాన్ని బర్మావత్ రాందాస్ కు అమ్మినాడు. దానికి సంబంధించి సాదాబ్కెనామా సందర్భంగా పట్టా చేయించుకోవాటానికి లింక్ డాక్యుమెంట్ కావాలని భద్రును రాందాస్ కోరటంతో భద్రు తాను గతంలో 2 ఎకరాలు కొనుగోలు చేసిన లింక్ డాక్యుమెంట్‌ను ఇచ్చాడు. ఇదే అదనుగా చేసుకున్న రాందాస్ ఆ లింక్ డాక్యుమెంట్‌తో తాను కొనుగోలు చేసిన ఎకరంతో పాటు భద్రు కు చెందిన ఎకరం భూమి ని కూడా తన పేరుపై పట్టాచేయించుకొని రైతు బంధు పొందుతున్నాడు. గ్రామంలో ఎవరితోను సఖ్యతగా ఉండని భద్రు ఆ ఊరి నుండి పక్కగ్రామం చీమలవారిగూడెంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో బర్మావత్ భద్రు సాగుచేస్తున్న భూమి పై హక్కు తనకే ఉందని ఎవరులేని సమయంలో గురువారం రాత్రి పత్తి పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేసి పరారైనాడు. బాధితుడు బర్మావత్ భద్రు పిర్యాదు మేరకు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బ్కెరు గోపిలు ధ్వంసం చేసిన పంటను పరిశీలించారు. నిందితుడ్కెన రాందాస్ తనపై గ్రామస్తులు దాడి చేస్తారనే భయంతో పోలీసు స్టేషన్ లో తలదాచుకున్నాడు. దీనిపై అగ్రహం చెందిన గ్రామస్తులు పోలీసు స్టేషన్ కు చేరుకోని భద్రును బయటకు రప్పించి దాడికి ప్రయత్నంచగా సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై గోపీలు అడ్డుకోని గ్రామస్తులు హెచ్చరించి పంపించి వేసారు. దీనికి సంబంధించి పోలీసులు విచారణ చేస్తున్నారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోకు అవార్డుల పంట

**-డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు**



**దేవరకొండ /సామాజిక తెలంగాణ/ ఆగస్టు 1** దేవరకొండ ఆర్టీసీ డిపో లో ఉద్యోగులుగా పనిచేస్తున్న 15 మందికి ప్రగతి చక్ర అవార్డులు వచ్చినందుకు ఉద్యోగులకు డిపో మేనేజర్ త ల్లాడ రమేష్ బాబు శు క్రవారం ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నల్గొండ ఆర్ఎం కార్యాలయంలో ఆర్ ఎం జాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఉత్తమ ఉద్యోగులుగా 28 మందికి ప్రగతి చక్ర అవార్డులు అందజేశారని డిపో మేనేజర్ అన్నారు. అందులో భాగంగా దేవరకొండ డిపోకు చెందిన 15 మందికి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని డిపో మేనేజర్ అన్నారు. బెస్ట్ కండక్టర్స్ లుగా టీఎస్ రెడ్డి జావీద్ అలీ అజారుద్దీన్ ఆర్ శ్రీనివాసులు కే బాలు పి రేవంత్ రావు బెస్ట్ డీజిల్ సేవ్ డ్రైవర్ లుగా వివి రెడ్డి ఏ రమేష్ బి య ల్లయ్య బెస్ట్ ప్రవేట్ ఎయిర్బస్ డ్రైవర్స్ లుగా జె శివారెడ్డి ఖదీర్ భాష బెస్ట్ మెకానిక్ గా మీ రాజశేఖర్ లు దేవరకొండ ఆర్టిసి డిపోకు చెందిన 15 మందికి అవార్డులు రావడం సంతోషంగా ఉందని అవార్డులు అందుకున్న ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పాఠశాల సమస్యలపై గిరిజన సంఘం అందోళన

**రక్షణ గోడ లేక అసాంఘిక పనులు**



**కారేపల్లి సామాజిక తెలంగాణ** కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలపై శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఎదుట అందోళన చేశారు. పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్బంగా గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం పాఠశాలకు రక్షణ గోడ లేకపోవటంతో పాఠశాల అవరణం అసాంఘిక శక్తులకు అడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో టీవీ వంటి ఖరీద్కెన వస్తువులు మాయమవుతున్నాయన్నారు. విద్యుత్ సౌకర్యం లేక రాత్రుళ్లు చీకటి రాజ్యం ఏలుతుందన్నారు. నాల్గు దశాబ్ధాల చరిత్ర ఉన్న ఈ పాఠశాల తరగతి గదులు శిధిలావస్థలు ఉన్నాయని వాటిని పునర్మీనం చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో విద్య, వైద్యం పట్ల పాలకులు చూపుతున్న వివక్షతను ఈ పాఠశాలే నిదర్శమన్నారు. తక్షణమే పాఠశాలకు రక్షణ గోడ నిర్మించాలని, తరగతి గదుల నిర్మాణం చేయాలని, సెక్యూర్టీ గార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమస్యలపై కలెక్టర్, డీఈవో కార్యాలయం వద్ద ధర్నాకు దిగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం సోషల్ మీడియ కన్వీనర్ దారావత్ వినోద్‌కుమార్, డీవైఎఫ్ఐ నాయకులు ధారావత్ రవికుమార్, భూక్య మల్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ బహిరంగ చర్చకు రండి

**ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి**



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి** యూరియా పంపిణీపై అసత్య ఆరోపణలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు మండల రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నిన్న పత్రికల ద్వారా విసిరిన సవాల్‌ను స్వీకరించి, ఈ రోజు (ఆగస్టు 2న) ఐలాపూర్ రైతు వేదిక వద్ద బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గూడ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే సంజయ్ చేస్తున్న అబద్ధపు ప్రచారాల వల్ల నియోజకవర్గ రైతాంగం తీవ్ర అయోమయానికి గురవుతోందని అన్నారు. యూరియా సరఫరాలో వాస్తవాలను చర్చించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, చర్చకు వచ్చి వాస్తవాలను నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొరిగం రాజు, వైస్ చైర్మన్ ఏలాల వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దుదిగమ గంగాధర్, మాజీ సీడీసీ చైర్మన్ వెల్మల సుగుణాకర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దామెర శ్రీనివాస్, తిప్పిరి అశోక్, బోల్లవెని శంకర్, గుమ్మాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పోట్రు ప్రవీణ్ ....

**కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ...**




**తల్లాడ ఆగస్ట్ 01, సామాజిక తెలంగాణ న్యూస్ ....** తల్లాడ పట్టణానికి చెందిన గుండ్ల వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ కుమారుడు గుండ్ల రాకేష్ గుండెపోటుతో ఇటీవల హైదరాబాదులో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ యువజన నాయకులు మరియు పోట్రు లక్ష్మయ్య ట్రస్టు వ్యవస్థాపకులు పోట్రు ప్రవీణ్ శుక్రవారం రాకేష్ కుటుంబాన్ని సందర్శించి రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.అధైర్య పడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తల్లాడ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, పార్టీ పట్టణ అధ్యక్షులు జివిఆర్, శ్రీనివాస్ రెడ్డి,పోట్రు కిరణ్, గద్దె నరేష్,కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి ఏనుగుల అంజి.తదితరులు కార్యక్రమంలో ఉన్నారు.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
ఆగస్టు, 2,శనివారం 2025

## జనహిత పాదయాత్ర రూట్ ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..





**ఆర్మూర్,ఆగస్టు 01(సామాజిక తెలంగాణ):**
ఆర్మూర్ నియోజకవర్గంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కొనసాగించనున్న పాదయాత్ర రూట్ ను ఎమ్మెల్సీ రాష్ట్ర బల్మూరి వెంకట్,జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, మారా చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర ఆర్మూర్ నియోజకవర్గంలో ఆలూరు గ్రామంలో మొదలై గగ్గుపల్లి,ఇస్సాపల్లి, సుభాష్ నగర్,ఆర్మూర్ పట్టణంలోని ఆలూరు రోడ్డు కాశి హనుమాన్ వీధి,జెండా గల్లి, గోల్ బంగ్లా మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని పట్టణంలోని పాత బస్టాండ్ లో బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్,ఆర్మూర్ మాజి మునిసిపల్ చైర్మన్ పండిత్ పవన్,మాజి వైస్ చైర్మన్ లింగ గౌడ్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జీవన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్,రవికాంత్ రెడ్డి,ముక్కెర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవనాల సాగు పై రైతులకు శిక్షణ






**కురవి: సామాజిక తెలంగాణ ఆగస్టు 01**
శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని జె.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల ఆధ్వర్యంలో శుక్రవారం మల్యాల లో షెడ్యూల్డ్ కులాల రైతులకు "షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో" ఉద్యాన పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం,పండ్ల మొక్కల వితరణ కార్యక్రమం నిర్వహించబడింది. మొదటగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వారు సూత్రీకరించిన " మిరపలో నల్ల తామర పురుగుల సమగ్ర యాజమాన్యం" పై కర పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయనిర్మల మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి చేయాలని, ఎరువుల వాడకం తగ్గించి, సహజ వ్యవసాయాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని, క్రమం తప్పకుండా రైతు వేదికలలో ప్రసారం చేస్తున్న శాస్త్రవేత్తల సలహాలను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని తెలియజేశారు. జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ...ఆయిల్ పామ్ పంట సాగు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు, కోకో సాగు అవకాశాలు, ఆయిల్ పామ్ పంట సాగుతో వచ్చే లాభాల గురించి



రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఇస్తున్న ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త ,అధిపతి కత్తుల నాగరాజు వర్షాకాలం సాగుకు అనువైన అధిక దిగుబడి నిచ్చే కూరగాయ రకాల గురించి వివరిస్తూ, రైతులు మిరప తోటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. కొత్త మామిడి తోటల ఏర్పాటు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. కె.వి. కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ క్రాంతి కుమార్ ఉద్యాన పంటలలో ఎరువుల యాజమాన్యం, మట్టి పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు సూచనలు చేశారు. అదేవిధంగా పంట కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకూడదని, భూసారం కాపాడుకోవాలని తెలియజేశారు. శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మిరపను ఆశించే తెగుళ్ల కీటకాల సమగ్ర నివారణ గురించి రైతులకు వివరించారు. యూనివర్సిటీ సూత్రీకరించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంబిస్తే మిరపలో చీడపీడలను సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలియజేశారు. కె వి కే శాస్త్రవేత్త శ్రీమతి సుహాసిని మాట్లాడుతూ మామిడి, ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేసే విధానాన్ని కూలంకషంగా రైతులకు వివరించారు. అనంతరం మల్యాల ఉద్యాన కళాశాల టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ అశోక్ పండ్లు, కూరగాయలలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించిన పలువురు రైతులను శాస్త్రవేత్తలు అధికారులు సన్మానిస్తూ, రైతులందరికీ వీరు ఆదర్శప్రాయం అని కొనియాడారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం హాజరైన రైతులందరికీ మామిడి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా వ్యవసాయ,ఉద్యాన అధికారులు, హెచ్.ఆర్.ఎస్. శాస్త్రవేత్తలు, కె.వి.కె శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు...

## 2 లక్షల ఎల్ ఓ సి అందజేత..



**ఆర్మూర్,ఆగస్టు 01 (సామాజిక తెలంగాణ):**
ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామానికి చెందిన గుండు గంగాధర్ అధిక ఆంటిబయోటిక్స్ తొ బాధపడుతూ చికిత్స కొరకు నిమ్స్ హాస్పటల్ లో చేరారు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ విన్నవించగా ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,00,000 లక్షల ఎల్ ఓ సి ని అందించడం జరిగింది.ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా భద్రత -పోలీసు బాధ్యత



**మహబూబ్నగర్ ఆగస్టు 01:( సామాజిక తెలంగాణ)**
జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్యాక్సీ స్టాండ్ ఏరియాలో ప్రజా భద్రత – పోలీసు బాధ్యత కార్యక్రమం నిర్వహించారు.టూ టౌన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఇజాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రజలు డ్రైవర్లతో సిఐ మమేకమై సుదీర్ఘంగా మాట్లాడారు. స్కూళ్ళు కాలేజీలు గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు.పోలీసుల ఉనికి మీ భద్రత కోసం" చట్టపరంగా జీవించే వారికి భయపడాల్సిన అవసరం లేదు.వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకం.రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డులో ఉంటారు – ఇది జీవితాంతం మచ్చ.ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు – బైండోవర్ తప్పదు.కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది.మహిళల పట్ల గౌరవం తప్పనిసరి – వేధింపులపై శిక్షలు తీవ్రంగా ఉంటాయి.ముఖ్యంగా బాలికలు చదువుకునే వయసులో ప్రేమలు పెళ్ళిళ్ళు అని మోహ వ్యామొహాలకు లోనై చిన్న చిన్న ఆకర్షణలకు గురై విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు.మహిళలు విధ్యారినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుంది.సమాచారం ఇచ్చి సహాయం పొందండి అన్నారు.సైబర్ మోసాలకు లొంగకండి, ఆశలకు బలి కాకండి.డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట – ఇవి జీవితాలను నాశనం చేస్తాయి.
రోడ్డు భద్రత పాటించాలి – మద్యం సేవించి వాహనాలు నడపకండి.ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయరాదు–అక్రమ రేషన్ వ్యాపారాలు నేరమే.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి. వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానికి IPS సంకల్పాన్ని వివరించారు.ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి భద్రతలు మెరుగుపడతాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో 2టౌన్ ఎస్ఐ నరేందర్ రెడ్డి ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది .పట్టణ ప్రజలు డ్రైవర్లు సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, బాలరాజు AHTU, షి టీమ్ సభ్యులు,పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీల పథకాల ప్రభంజనం



**దేవరకొండ /సామాజిక తెలంగాణ/ ఆగస్టు 1**
దేవరకొండ పట్టణం లో గల తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు నల్లగొండలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలు పాల్గొని తన ప్రతిభ చాటారని తెలంగాణ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం హరిప్రియ శుక్రవారం తెలియజేశారు. విద్యార్థినిలు కళాశాలలో చదువుతూ ఆటలలో కూడా తన ప్రతిభను కనబరచడం సంతోషంగా ఉందని అన్నారు. మా కళాశాల విద్యార్థినీలు బంగారు, సిల్వర్ పతకాలు సాధించడం కళాశాలకు గర్వకారణమని, కళాశాలకు మంచి పేరు తీసుకురావడం జరిగిందని అందుకు విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రిన్సిపాల్ అన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థినీలు బి శివాని సీనియర్ రంగంలో ఆర్ సుమలత ఆర్ సుభాని ఆర్ సౌజన్య ఆర్ శ్రావణి బి సంధ్య ఎస్ సౌజన్య ఆర్ శ్రావణి, జూనియర్ రంగంలో సిల్వర్ పథకాలు ఏ నందిని సిల్వర్ పథకం సాధించారు. సీనియర్ రంగంలో మంచి ప్రతిభను కనబరిచిన ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి స్థాయిలో జరగబోయే కాంపిటీషన్స్ అదిలాబాదులో 6,7 తారీకులలో జరగబోయే పోటీలలో పాల్గొంటారని జూనియర్ ఆరుగురు విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ శ్వేత మహేశ్వరి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య ఆశయాలను సాధించాలి.

**-డబ్బికార్ మల్లేష్**
**-అంజయ్య చిత్రపటానికి పూలమాలవే శనివాళ్లు అర్పించిన సిఐటియు నాయకులు**



**మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 01:(సామాజిక తెలంగాణ):-**
కామ్రేడ్ నకిరేకంటి అంజయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీఐటీయూ నాయకులు నకిరేకంటి అంజయ్య వర్ధంతి సభ నిర్వహించారు. అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య నిరంతరం కార్మికుల కోసం పోరాటాలు చేశారని, వారి హక్కులు, సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. హమాలీ కార్మికుడిగా ఎఫ్ సి ఐ లో హమాలీల ఐక్యతకు కృషి చేశారని చెప్పారు. కార్మికులను సంఘటితం చేసి సంఘాల నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. అదేవిధంగా సిపిఎం పార్టీ బలోపేతంకు కృషి చేశారన్నారు. కార్యకర్తలకు, కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం చేయటంలో తమ వంతు పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, పట్టణ కమిటీ వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, బొచ్చు కోటిరెడ్డి, దేశిరాం నాయక్, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధనా, అరుణ, ఊర్మిళ, పులమ్మ, రమేష్, బి ఎం నాయుడు, ఏసు, వజీర్, వెంకటయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**-SFI సైకిల్ యాత్ర డిమాండ్**
**-పిఎంసి నిధులు 16లక్షల రూపాయలు వచ్చిన అభివృద్ధి కి నోచుకోని నాంపల్లి ఆదర్శ పాఠశాల**



**నాంపల్లి . ఆగస్టు 01 సామాజిక తెలంగాణ:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర శుక్రవారం నాంపల్లి మండలానికి చేరుకోవడం జరిగింది.ఈ యాత్ర కు ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి యాత్ర కు ఘన స్వాగతం పలికారు.అనంతరం లిజిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నాంపల్లి ఆదర్శ పాఠశాలలో పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు తెలుగు టీచర్ మరియు హిందీ టీచర్ ఇంగ్లీష్ టీచర్ లేకపోవడంతో విద్యార్థులు సిలబస్ కోల్పోతున్నటువంటి పరిస్థితి ఉందని సైకిల్ యాత్ర దృష్టికి తీసుకురావడం నాంపల్లి ఆదర్శ పాఠశాల ముందు విద్యార్థులతో కలిసి సైకిల్ యాత్ర బృందం ధర్నా చేయడం జరిగింది.నాంపల్లి ఆదర్శ విద్యార్థులకు పాఠాలు జరగకుండా విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందుకు పోతాయి అని ప్రశ్నించారు. నాంపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు కూడా అందరికి అందలేదని చెప్పారు. ఆదర్శ పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం లో వారానికి ఒక్క కోడి గుడ్డు మాత్రమే పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది. అన్ని రూములలో ఫ్యాన్స్ సౌకర్యాలు మరియు బెంచీలు సరిపడా లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని పాఠశాలలకు పిఎంసి నిధులు గత మార్చి నెలలో విడుదల కావడం జరిగింది అందులో భాగంగా నాంపల్లి ఆదర్శ పాఠశాలకు 16 లక్షల 4230 రూపాయలు రావడం జరిగింది. అయినా నాంపల్లి ఆదర్శ పాఠశాలలో ఇలాంటి అభివృద్ధికి నోచుకోలేదని దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న రీతిలో నాంపల్లి ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన మర్రిగూడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ అయిన విషయం తెలిసిందేనని నాంపల్లి ఆదర్శ పాఠశాలలో కూడా ఆదర్శ పాఠశాలల ఏడి హైదరాబాదు వారు మరియు నల్గొండ జిల్లా కలెక్టర్ నాంపల్లి ఆదర్శ పాఠశాలను సందర్శించి ఇందులో జరిగిన అవినీతి అక్రమాలు చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని. ప్రభుత్వాన్ని మరియు జిల్లా విద్యాశాఖ అధికారుల మోసం చేస్తూ విద్యావస్థకి మచ్చ తెస్తున్న నాంపల్లి ఆదర్శ పాఠశాల పియంసి నిధులపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సందర్శించిన సైకిల్ యాత్ర డిమాండ్ చేస్తుంది. తక్షణమే నాంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు అందించాలని పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన తమరికి తెలియజేస్తున్నాం లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య, స్పందన, కోరే రమేష్, ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, వీరన్న, జగన్, జగదీష్,మణి, ప్రవీణ్, రాకేష్, ప్రణిత్, ఇమాన్యుల్ తదితరులు పాల్గొన్నారు

# గొర్రెలు మేకలకు నీలి నాలుక వ్యాధి టీకా వేయించాలి

**-రంగారెడ్డి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ రావు**
**-మల్కారంలో "నీలి నాలుక వ్యాధి " టీకా ప్రారంభం**
**-ఈనెల 9 వ తేదీ వరకు కార్యక్రమం**



**శంషాబాద్ సామాజిక తెలంగాణ ఆగస్టు 1** గొర్రెలు, మేకలకు పెంపకం దారులు నీలి నాలుక వ్యాధి టీకా తప్పకుండా వేయించాలని రంగారెడ్డి జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ మధుసూదన్ రావు అన్నారు. ఈ నెల 1-9 తేదీ వరకు శంషాబాద్ మండలంలో ఉచితంగా గొర్రెలు మేకలకు నీలి నాలుక వ్యాధి టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మల్కారం గ్రామంలో గొర్రెలు మేకలకు టీకా వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా మూగజీవాలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అవి మృత్యువాత పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గొర్రెలు మేకలకు ఏ రకమైన అనా రోగ్యకరమైన ఇబ్బందులు ఏర్పడినా వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి వైద్యం అందించాలని సూచించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. శేఖర్ మాట్లాడుతూ మల్కారం గ్రామంలో 877 గొర్రెలు, మేకలకు తొలి రోజు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. మిగతా పెంపకం దారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ సంపత్ , ఓఎస్ లు దానయ్య ఎండి . హాజీ, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మల్కారం గ్రామ అధ్యక్షుడు ఇ. శ్రీశైలం, ఇ. నర్సింహా సిహెచ్. బాల్ రాజ్ కె . కొమురయ్య ఇ. అంజయ్య ఇ. మల్లయ్య ఇ. రాములు ఇ. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలి

**-ఎడ్ల లింగస్వామి**



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఆగస్టు 1** ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చుంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజును విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మాల మహానాడు చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్, ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేయరాదని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. చౌటుప్పల్ మండలంలో రాజీవ్ యువ వికాసం పథకంలో మాలలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎడ్ల లింగస్వామి, సంగం నరసింహ, జువ్వి రఘుపతి, దౌడి యాదగిరి, ఆవుల గణేష్, తగరం వెంకటేశం, యనమల నాగరాజు, జువ్వి శివ, సాతిరి భానుచందర్, ఆవుల గణేష్, కట్ట శంకర్, మనే కుమార్, గోలి స్వామి, మాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర్లు రాజకీయాల్లో ముందుండాలి

**-దరిపల్లి ప్రవీణ్ కుమార్**
**చౌటుప్పల్ కన్వీనర్ గా సిలివేరు శ్రీనివాసు**



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఆగస్టు 1** కుమ్మర్లో రాజకీయంగా చైతన్యం ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లక్కారం పరిధిలో గల జయశ్రీ ఫంక్షన్ హాల్ లో మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుమ్మర్ల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అడ్అక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ గా సిలివేరు శ్రీనివాస్ ను, కో-కన్వీనర్ గా సిలువేరు వెంకటేష్ , తాడూరి వెంకటేష్ ను , సభ్యులుగా తిగుళ్ల నరసింహ, కోర్పూరి లింగయ్య, బొడ్డుపల్లి మల్లేష్, పోలేపల్లి ముత్యాలు, సిలివేరు నరేష్, రాదరపు జంగయ్యలను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, కుమ్మర్లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, కుమ్మరి కులవృత్తి చేసుకునే వారికి ఉచితంగా మట్టిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, జిల్లా కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, మాజీ ఉప సర్పంచ్లు మల్కాజిగిరి కృష్ణ, తీగుళ్ల చంద్రయ్య, నాయకులు చిలువేరు జంగయ్య, నరసింహ, వెంకటేష్, గాలయ్య, ముత్యాలు, వెంకటేష్, నరసింహ, శ్రీకాంత్, కృష్ణ,నరసింహ, అంజయ్య, మల్లేష్, జిల్లా నాయకులు తాడూరి సత్యం, తాడూరి ఆంజనేయులు, బొడ్డుపల్లి రాజు తదితర కుమ్మర్లు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే



**నకరికల్లు ఆగస్టు 1 (సామాజిక తెలంగాణ దినపత్రిక)** నల్గొండ జిల్లా కనగల్ మండలం దర్వేశ్వరం గ్రామంలో జరిగిన నార్కట్పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బద్దం రామ్ రెడ్డి మనవరాలు మొదటి జన్మదిన వేడుకలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు వీరితో పాటు పలువురు బందు మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రజాలకు అదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ ఎమ్మెల్యే పద్మమావతి రెడ్డి



**మోతె సామజిక తెలంగాణ న్యూస్ ఆగస్టు 1(ప్రతి నిది )** పెదప్రజలకుఅందుపాటులో ఉండి ప్రజా సేవ చేయడమే కాకుండా పజలకు అందు పాటు ఉండి సేవాచేయడం అదృష్టం మన్నారు శుక్రవారం నాడు మోతే తహసీల్దార్ వెంకన్న అధ్యక్షుతనా జరిగిన ఆహార భద్రత కార్డు పంపాణి కార్యక్రమనికి ముఖ్యఅతిగా హాజరై నా కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ గతా ప్రభుత్వం చేయని విధాగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు అవుతునారు మండలనికి ఈరోజు వరకు 14497 ర్ రేషన్కార్డు మంజూరు చేసిన ఘ న్నత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు అనంతం మండలం లో మాజీ జడ్పీటీసీ మాత్రు నాయక్ కు మరియు హుసేనాబాద్ మోతె గ్రామానికి చేసిందనా దోసపాటి యలమ్మా కుటుంబలకు పరామర్శించినారు ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా కలెక్టర్ తేజస్ నాదాలల్ పవర్ నాయకులు మాజీ జడ్పీటీసీ పి పుల్ల రావు మాజీ ఎంపీపీ ఆశ మండల పార్టీ అధ్యక్షులు కే సంతోష్ రెడ్డి దోసపాటి చిరంజీవి సామ చిన్న వెంకట్ రెడ్డి బొక్క ఉపేందర్ రెడ్డి

## నాంపల్లి మండల మహిళా సమాఖ్య నూతన ఏపీఎంగా శోభారాణి



**నాంపల్లి ఆగష్టు 01(సామాజిక తెలంగాణ:** నాంపల్లి మండల మహిళా సమైక్య కార్యాలయంలో నూతన ఏపీఎంగా శోభారాణి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ నాగమణి, సత్యనారాయణ, సత్యం, శ్రీశైలం, సావిత్రి, పద్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి ఘనంగా పుట్టినరోజు వేడుకలు







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ ఆగస్టు1:** వికారాబాద్ బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే. గోపాల్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కేక్ కట్ చేయించి తినిపించడం జరిగింది. మరియు ఈ వేడుకల్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
ఆగస్టు, 2,శనివారం 2025

## శాలిగౌరారం మండలానికి నూతన ఏ పీ ఎం గా పోలె పల్లి శంకర్.



**శాలిగౌరారం ఆగస్టు1( సామాజిక తెలంగాణ )**

శాలిగౌరారం మండల నూతన ఏ పీ ఎం గా పోలేపల్లి శంకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇతను మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో ఏపీఎం బాధ్యతలు నిర్వర్తించి బదిలీ పై శాలిగౌరారం మండలానికి వచ్చారు. గతంలో ఇక్కడ ఏపిఎం గా పనిచేసిన ధర్మబోయిన రాములు బదిలీ పై కట్టంగూ కి వెళ్లారు

## ఎరువులు మందుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**నాంపల్లి ఆగష్టు 01(సామాజిక తెలంగాణ:**

శుక్రవారం నాంపల్లి మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి బండారు శివ పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చెయ్యడం జరిగింది. ఎవరైనా కాలం చెల్లిన పురుగు మందులను అమ్మినచో వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అలాగే అన్నీ రకాల ఎరువులను ఎంఆర్పి ధరలకే రైతులకు అమ్మకం చేయాలని సూచించడం జరిగింది. ఎవరైన ఎరువుల కృత్రిమ కోరత సృష్టిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది.రైతులు తప్పనిసరిగా విత్తనాలు ఎరువులు, పురుగుమందుల విక్రయాలకు సంబంధించిన రశీదు తీసుకోవాలి సూచించారు నిబంధనలు అతిక్రమించి ఎరువుల వ్యాపారం చేస్తే అట్టి డీలర్స్ పై తమకు ఫిర్యాదు చెయ్యాలి అని కోరారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం పండుగను ఘనంగా నిర్వహించండి.



ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఎన్సీపీ పార్టీ జాతీయ నాయకత్వం సూచనలు మేరకు తెలంగాణ రాష్ట్రంలో కూడా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

**సామాజిక తెలంగాణ ఆగస్టు 1 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

సరోజినాపురం ఈ నెల 9న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ నుండి ఇద్దరు ఎంపీలు. అదే విధంగా భారత ప్రభుత్వ మాజీ సలహాదారు మినిస్ట్రీ ఆఫ్ FAF, భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు రామ్ కుమార్ వాలియా ని ఆహ్వానించడం జరుగుతుంది. అదే విధంగా జిల్లా కలెక్టర్ గారిని, జిల్లా ఎస్పీ ని, ఐటీడీఏ పీవో భద్రాచలం గార్లను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పొనక రాందాస్, పుట్టబంతి హరిబాబు,సూరే సీతారాములు, ఈసం నాగలక్ష్మి, ఊకే వెంకన్న, కిన్నెర రామకృష్ణ, ధరావత్ బాలాజీ, ఓరుగంటి రమేష్, కుదురుపాక నిర్మల, జబ్బ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.మద్దిశెట్టి సామేలు,ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్.

## ప్రజలను నేరుగా కలుసుకోవడానికి జనహిత పాదయాత్ర

**– టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్**



**(సామాజిక తెలంగాణ)పరిగి,ఆగస్టు 01,**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ గార్ల నేతృత్వంలో జనహిత పాదయాత్ర మొదటిరోజు పరిగి నియోజకవర్గంలో పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి మండలం రంగాపూర్ గేట్ నుండి పరిగి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చౌరస్తా (కోడంగల్ చౌరస్తా)వరకు అశేష జన సమూహం మధ్య 10,కి మీ సాగింది.ప్రజలు అడుగడుగునా పాదయాత్రకి బ్రహ్మరథం పట్టారు.అనంతరం పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సభలో పాల్గొని సభను ఉద్దేశించి వారు మాట్లాడారు.

## కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

# అంటే మనమంతా ఐక్యంగా ఉండాలి





**జిల్లా శాలివాహన కన్వీనర్– దరిపల్లి ప్రవీణ్ కుమార్**

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ డివిజన్ న్యూస్, ఆగస్ట్ 1**

కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. వీరితోపాటు కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి సంస్థాన్ నారాయణపురం మండలం నూతన కమిటీ అన్ని గ్రామాల కుల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థాన్ నారాయణపురం కన్వీనర్ గా చిలువేరు శంకర్, కో కన్వీనర్లుగా చిలివేరు సైదులు ఖమ్మంపాటి లక్ష్మణ్, సభ్యులుగా మురుగంటి శ్రీనివాసులు, చిలివేరు యాదయ్య, గుడ్డుపల్లి సత్యనారాయణ, చిలువేరు చిన్నస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు మండల కమిటీ మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ నూతన కమిటి సమావేశంలో సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఓరుగంటి గోపాల్ తోపాటు తాడూరి డిసిఎం ఆంజనేయులు, తాడూరి సత్యం, సంస్థాన్ నారాయణపురం టౌన్ కుమ్మరి సంఘం ప్రెసిడెంట్ సిలివేరు నరసింహ, మరియు సభ్యులు తెలంగాణ బిక్షం, చిలువేరు నారాయణ, చిలువేరు వెంకటేశం, చిలివేరు నరసింహ, చిలివేరు అంజయ్య, చిలువేరు సోమయ్య, మురిదొడ్డి శ్రీను, కొట్లూరి నవీన్, చిలువేరు శంకర్, చిలువేరు జంగయ్య, రమేష్, చిలివేరు బిక్షమయ్య, చిలువేరు రమేష్, మంచాల యాదయ్య, చిలువేరు జంగయ్య, చిలివేరు శ్రీశైలం, చిలివేరు కృష్ణయ్య, చిలువేరు అంజయ్య, వెంకటేష్, చిలివేరు అంజయ్య, చిలువేరు పెద్దయ్య, బొడ్డుపల్లి లక్ష్మయ్య, చిలివేరి కృష్ణయ్య, చిలువేరు పెంటయ్య, గుడిపల్లి సత్యనారాయణ, చిలివేరు గాలయ్య, కొట్లూరి లక్ష్మయ్య, చిలివేరు లింగయ్య తోపాటు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంజాయి మత్తులో యువకుల హల్ చల్...

**100 కు ఫోన్ చేసిన స్పందన కరువే**

**ముఖ్యమంత్రి ఈగల్ లక్ష్యం నేరవేరేది ఏలా**





**మేడిపల్లి ఆగస్టు 1 సామజిక తెలంగాణ**

గంజాయి మత్తులో యువకులు వీరంగం సృష్టించి అడ్డుకున్న మీడియా ప్రతినిధులపై దాడికి యత్నించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది.... శుక్రవారం సాయంత్రం సమయంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ సమీపంలో కొందరు యువకులు ప్రెస్ క్లబ్ సమీపంలో సిగరేట్ తాగుతుండగా ఇక్కడ తాగోద్దని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హెచ్చరించగా అప్పటికే గంజాయి తాగిఉన్న యువకులు మీరేం ఏం చేయలేరు మేం లోకల్ మీరే ఎక్కడి నుండో వచ్చారు అంటూ దాడికి యత్నించగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తిరగబడడంతో సదరు యువకులు ద్వీ చక్ర వాహనాలు వదిలి వెళ్లారు...యువకులు ఘర్షణకు దిగిన సమయంలో 100 కు ఫోన్ సమాచారం ఇస్తే అర్ధగంట అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోవాడం కొసమేరుపు...

## నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇళ్ళు

**పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**



**మేడిపల్లి అగస్ట్ 1 సామజిక తెలంగాణ**

నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వరం అని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు పిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ " ఇల్లు లేని అర్హులెవరైనా మిగిలి ఉంటే, వారు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేయాలి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హునికి అందాలన్నదే మా సంకల్పం. ఈ ఇళ్ల ద్వారా పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## తల్లిపాల వారోత్సవాల భాగంగా బాలింతల ఇంటింటి సందర్శన



**సామాజిక తెలంగాణ న్యూస్ శంకరంపేట ఆగస్టు 1**

శంకరంపేట మూడవ అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్నటువంటి బాలింతల గృహాలు మరియు సంవత్సరంలోపు పిల్లల గృహాలు సందర్శించి తల్లిపాలపై అవగాహన కల్పించారు ,అలాగే పిల్లల పెరుగుదల వారు తీసుకోవలసినటువంటి పోషకాహారం గురించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు,

ఈరోజు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా బాలింత గృహ సందర్శన నిర్వహించి వారికి తల్లిపాలపై అవగాహన కల్పించారు,

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్స్ జ్యోతి,నాగరాణి, ఆశ వర్కర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఆగస్టు 1**

బీఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి గారి జన్మదిన వేడుకలు స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయనతో కేక్ కట్ చేయించి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలతో పూలదండలతో సత్కరించారు.

అదేవిధంగా మైనార్టీ నాయకులు ఇబ్రహీం గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూరి పరమేష్,చిన్నం బాలరాజు,టౌన్ యువత అధ్యక్షులు తోర్పునూరి నరసింహ ,ఆరుట్ల లింగస్వామి, వలందాసు సతీష్, గజేంద్ర,శంకర్ రెడ్డి, ముషీర్,ఢిల్లీ శంకర్ రెడ్డి, నలపరాజు రమేష్, తూర్పునూరి మల్లేష్ గౌడ్,చెవగోని మహేష్ గౌడ్,మెట్టు మహేశ్వర్ రెడ్డి ,మలిగే బాలకృష్ణ , పిల్లలమర్రి సాయికుమార్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
ఆగస్టు, 2,శనివారం 2025

# యువత జీవితాలను చిత్తు చేస్తున్న డ్రగ్స్, గంజాయి మహమ్మారిని తరిమి కొట్టలి

-డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి నాయక్,మల్లం మహేష్.



**మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 1:(సామాజిక తెలంగాణ):-**
డ్రగ్స్, గంజాయి మరియు బెట్టింగ్ యాప్స్ లను నిర్మూలించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి నాయక్ మల్లం మహేష్ కోరారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త యువ చైతన్య సైకిల్ యాత్ర లో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో యాత్ర వచ్చిన సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు మద్యపానం వల్ల యువత చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. గంజాయి నిర్మూలన ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు రద్దు చేయాలని గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లెల్లో డ్రగ్స్ గంజాయి యువతను చెడు మార్గంలో పట్టిస్తుందని అన్నారు. డ్రగ్స్ గంజాయి బారిన పడుతున్న యువత సామాజిక బాధ్యతలు మరిచిపోయి అయిపోయింది అనేక అగ్రిత్యాలకు పాల్పడుతూ తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను డ్రగ్స్ గంజాయి మత్తులో మద్యం మత్తులో ముంచుతున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగం తీసుకోవాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి యాడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది ఇప్పటివరకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించడం లేదు కేవలం కొన్ని లక్షల ఉద్యోగాలు మాత్రమే భారతి చేసింది నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా నిరుద్యోగ యువతను మతం మత్తులో కులం మత్తులో డ్రగ్స్ గంజాయి మత్తులో ఉండేలా పాలన సాగిస్తుంది. యువతను తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుంది. యువత సేడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సామాజిక చైతన్యంతో సమాజాభివృద్ధికి పాటుపడాలి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయింది దానిని నివారించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టినట్టు వ్యవహరిస్తుంది లక్షల మంది విద్యార్థి నిరుద్యోగ యువత డ్రగ్స్ గంజాయి బారినపడి తమ యవ్వనాన్ని కోల్పోతున్నారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. డి వై ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల మూలంగా లక్షల రూపాయలు అప్పుల పాలై జీవితాలను కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. కావున నేటి విద్యార్థులు యువత గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, వడ్డగాని మహేష్, గద్దపాటి సుధాకర్, పోకల శశిధర్, రాజేష్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 19వ వర్ధంతి




**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఆగస్టు 1**
కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 19వ వర్ధంతి చౌటుప్పల్ మండల మున్సిపల్ ఆధ్వర్యంలో కందాల రంగారెడ్డి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా గారు వారి చిత్రపటానికి పూలమాలనుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాం కాలంలో బాంచన్ దొర కాల్మొక్త అనేదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాయకత్వం వహించినటువంటి నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా కృష్ణమూర్తిగారు పనిచేశారు. అనేక కూలి పోరాటాలు చేసి పేద ప్రజలను ఏకం చేసి ఎర్రజెండా చేతబట్టి అనేక పోరాటాలు చేసినటువంటి నాయకుడు కృష్ణమూర్తిగారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, బోయ యాదయ్య, కొంతం శ్రీనివాస్ రెడ్డి, నేరేడి మహేష్ చింతకాయ నరసింహ, చింతపల్లి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "కరీంనగర్ లో 8న బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ"



**ఆగస్టు-01//(కరీంనగర్ సామజిక తెలంగాణ ప్రతినిధి)**
కరీంనగర్ లో ఈనెల 8న సర్కస్ గ్రౌండ్ లో బిఆర్ఎస్ పార్టీ నేతలు నిర్వహించబోయే బీసీ రిజర్వేషన్ల సాధన సభ ఏర్పాటు స్థలాన్ని బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో సభను నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్,ఎమ్మెల్సీ మధుసూదన చారి,ఎమ్మెల్యే సంజయ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మరియు మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు వాస్కుల సుధాకర్ వినతిపత్రం



**సామాజిక తెలంగాణ ఆగస్టు ఒకటి ఎస్ 10 డివిజన్ రిపోర్టర్ సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ**
భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో దేవరకొండలో 20 వార్డులలో అద్వానంగా ఉన్న రోడ్ల గురించి మరియు పారిశుద్ధ్య లోపం గురించి మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు నేతాల వెంకటేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉండాల అంజయ్య సముద్రాల సహదేవులు కుంభంతిరుపతి గౌడ్ కాసుల శంకరయ్య పొలగోని గణేష్ గౌడ్ చిత్రియాల నాగేంద్ర పున్నవెంకటేశ్వర్లు సంపంగి సైదులు చిత్రం ఉదయ్ గుండాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ అంతరాయం



**కల్లూరు (ఆగస్టు 1), సామాజిక తెలంగాణ.**
కల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో నేడు చంద్రుపట్ల గ్రామం వద్ద ఖమ్మం నుండి దేవరపల్లి వెళ్ళే గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి వంతెనను దాటుతన్న, టవర్ లైన్ల మార్పిడి పని జరుగుతున్న సందర్భంగా అట్టి టవర్ లైన్ల పనులకు అడ్డుగా ఉన్న 11 కెవి లైన్ల (11 కెవి చంద్రుపట్ల ఫీడర్) కు ఉదయం గం.07.00ని. నుండి రాత్రి గం.07.00ని.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. ఈ సందర్భంగా రఘునాథగూడెం గ్రామమునకు గృహ మరియు వ్యవసాయ విద్యుత్ పూర్తిగాను, చంద్రుపట్ల గ్రామమునకు వ్యవసాయ విద్యుత్ మాత్రము సరఫరా నిలిపివేయబడును. వ్యవసాయ విద్యుత్ 3ఫేజు సప్లై రాత్రి గం.09.00 నుండి ఇవ్వబడును. కావునా అన్ని కాటగిరీ ల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని, కల్లూరు విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ తెలిపారు.

## పుట్టినరోజు వేడుకల్లో చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్




**శంషాబాద్ సామాజిక తెలంగాణ ఆగస్టు 1**
మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామ మాజీ సర్పంచ్ ఆనేగౌని నర్సింహ గౌడ్ మనవడు, ఆనేగౌని శ్రీధర్ - మౌనిక దంపతుల కుమారుడు క్రీతిన్ శివ్ గౌడ్ మొదటి పుట్టినరోజు రాత్రి శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని జైత్రి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చిన్నారి క్రీతిన్ శివ్‌తో కలిసి కేక్ కట్ చేసి ఆశీర్వదించారు. వేడుకలో పిసిసి ఉపాధ్యక్షుడు వేణు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే.చంద్రా రెడ్డి, నార్సింగీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్, చిన్న గోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్, నార్సింగీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు దండు ఇస్త్రారి, సుదర్శన్ గౌడ్, రాజ్‌కుమార్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పొగాకు రామ్ గోపాల్, రాణి రవి, దేవిక జగన్ గౌడ్, మహీందర్ రెడ్డి, సుజాత వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు దేపల్లి జ్యోతి గౌడ్, యాదయ్య గౌడ్, జ్యోతి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానాన్ని సవరించాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన మాల సంఘాల నాయకులు.



**మహేశ్వరం, జూలై 31, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**
జీవో నెంబర్ 99 ఎస్సీలలో గ్రూపుగా విభజించి మాల సామాజిక వర్గానికి మన విద్యార్థులకు పూర్తి అన్యాయం చేసే విధంగా ఉన్న రోస్టర్ పాయింట్ విధానాన్ని వెంటనే సవరించాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను మాల సంఘాల ప్రతినిధులు గురువారం ప్రజాభవన్ లో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్, చెరుకు రామచందర్, బేర బాలకిషన్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణలో గ్రూప్ త్రీ గా విభజించబడిన 26 మాల కులాలకు 22వ రోస్టర్ పాయింట్ వలన విద్యా, ఉద్యోగ రంగాలలో తీవ్ర నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న 40 లక్షల మంది మాల సమాజానికి అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మాల సమాజానికి మాల విద్యార్థుల ఉనికికి అన్యాయం జరగకుండా చూడాలని వారు కోరారు. మాల సమాజానికి విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరిగిన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

## వెలుగులు లేని వెన్నవల్లి. మొద్దు నిద్రలో పంచాయతీ అధికారులు.



**కల్లూరు ఆగస్టు 1 సామాజిక తెలంగాణ.**
మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామంలో వీధిలైట్లు గత కొంతకాలం నుంచి వెలగకపోవటంతో అధికారులకు ఎన్నిసార్లు తెలియచేసిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదముగా ఉన్నది. వ్యవసాయం సీజన్ మొదలవుతున్న సమయంలో రైతులు పనులకై వెళుతున్న తరుణంలో పొలాల్లో ఉన్నట్లుగానే గ్రామంలో కూడా చిమ్మ చీకటిగా ఉన్నది. గ్రామంలో వెళ్ళాలి అంటే వీధిలైట్లు వెల్లకపోవడంతో స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అసలే వర్షాకాలం మొదలవుతున్న అయిన తరుణంలో పాములు, తేళ్లు రోడ్లపైకి వచ్చి ఎవరిని కాటు వేస్తాయి అని అని భయం భయంగా తిరుగుతున్న స్థానిక ప్రజలు అదేవిధంగా శ్రావణమాసం మొదలైన అయిన తరుణంలో దేవుళ్లకు పెట్టుకునేవాళ్లు రాత్రులు గుళ్ళకు వెళ్లే సమయంలో వీధిలైట్లు లేక సెల్ ఫోన్లతో లైట్లు వేసుకొని గ్రామంలో తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినా కూడా పంచాయతీ సిబ్బంది మాకెందుకులే అని పట్టించుకోకుండా ఉండటం గ్రామస్తులు చాలా ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా పై అధికారులు మారుమూలన ఉన్న ఆంధ్రాకి తెలంగాణకి సరిహద్దుగా ఉన్న వెన్నవల్లి గ్రామాన్ని పట్టించుకుని వీధిలైట్లు డ్రైనేజీ పనులు త్వరితముగా చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షులుగా గంట బాలకృష్ణ గౌడ్ ఎన్నిక



**సామాజిక తెలంగాణ న్యూస్ ఆగస్టు 1 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా///**
ఎల్లారెడ్డిపేట పట్టణ బిజెపి అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గంట బాలకృష్ణ గౌడ్ శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, బిజెపి మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, జిల్లా నాయకులు పొన్నాల తిరుపతిరెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నంది నరేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బంధారపు లచ్చిరెడ్డి, కిరణ్ నాయక్, దాసరి గణేష్, అబ్దుల్ మియా తదితరులు పాల్గొన్నారు.

## కాదులూరు నుంచి పాదయాత్ర కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ పర్యటన భాగంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, త్రిష దామోదర్, పిలుపుమేరకు కాంగ్రెస్ నుండి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు నాయకోటి హరిప్రసాద్, నాయి కోటి నరసింహులు, పెదగోల శ్రీను,శంకర్ గౌడ్, బక్క సిద్దు, నదరి రమేష్, మాసన గారి నాగరాజ్, ఓ బలి మల్లేష్, ఎల్లప్ప, నిఖిల్, నరేందర్, లక్ష్మయ్య, మారి గారి సురేష్, నాయకోటి ప్రవీణ్, పోచ అనిల్, లడ్డు, శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు

## నూతన అంగన్వాడి కేంద్రాలు ప్రారంభం



**సామాజిక తెలంగాణ న్యూస్ ఆగస్టు 1 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా///**
ఎల్లారెడ్డిపేట మండలం కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్ర భవనాలను జిల్లా కలెక్టర్ సందీప్ ఝ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ జా మాట్లాడారు జిల్లాల్లో మొత్తం 565 అంగన్వాడి కేంద్రాలు ప్రైవేట్ భవనాలు కొనసాగుతున్నాయని వివరించారు డి ఎం ఎఫ్టీ నిధులు నిధులు రూపాయలు 20 కోట్లతో జిల్లాల్లోని ఆయా మండలాలో మొత్తం 9 కేంద్రాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టాయని తెలిపారు అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు ఇందులో భాగంగా మొదట అంగన్వాడి కేంద్రాన్ని కిసాన్ దాస్ పేటలో ప్రారంభించామని వివరించారు భవనం త్వరగా పూర్తిచేసేలా విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందికి అభినందనలు తెలిపారు నూతన భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు పిల్లలు ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు అనంతరం అంగన్వాడి పిల్లల చేత గేయాలను పాడించి వారితో ముచ్చటించారు తల్లిపాల వారోత్సవంలో భాగంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సబెరా బేగం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం ఈ ఈ పి ఆర్ సుదర్శన్ రెడ్డి తాసిల్దార్ ఎంపీడీవోలు స్థానిక నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గౌస్

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**సామాజిక తెలంగాణ న్యూస్ చిన్న శంకరంపేట్ ఆగస్టు 1**
శంకరంపేట మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన
బిఆర్ఎస్ కార్యకర్త ధ్యానబోయిన సత్తయ్య గత వారం రోజులు క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి వారి కుటుంబానికి 5000రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు,
ఈ కార్యక్రమంలో బిఆర్ స్వి మండల అధ్యక్షుడు ఇమ్మడి నరేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ అరికెల శ్రీహరి, మండల నాయకులు మెట్టు గణేష్, ధ్యానబోయిన భూమయ్య, గందే శ్రీశైలం, ఇమ్మడి రమేష్, నాయకులు, ధ్యానబోయిన వెంకట్, చిటుకుల లక్ష్మణ్, ధ్యానబోయిన రమేష్, సురేష్, శేరి నారాయణ, ధ్యానబోయిన శ్రావణ్, లింగం,విట్టల్, నాగరాజు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరుతున్న మైక్రో ఫైనాన్స్ ఆగడాలు




**కల్లూరు ఆగస్టు 1 సామాజిక తెలంగాణ .**
విస్తరించిన రుణ సంస్థలు వీధిన పడుతున్న కుటుంబాలు కల్లూరు మున్సిపాలిటీ కేంద్రం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ వేలాది మంది మహిళలు పనులకు వెళ్తుంటారు. పేద, దిగువ మధ్యతరగతి జనాభా గణనీయంగా ఉన్న ఈ ప్రాంతంపై కర్నాటక, తమిళనాడుకు చెందిన మైక్రో ఫైనాన్స్ సంస్థలు గురి పెట్టాయి. కొన్ని సంస్థలు ఇక్కడే కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని రుణాలు ఇస్తున్నాయి. ఒక కల్లూరు పట్టణంలోనే రూ.5 నుంచి రూ.7 కోట్లు పైగా మైక్రో ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇచ్చాయి. వీటి ప్రతినిధులు ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో డబ్బువసూలు చేస్తూ బెదిరిస్తూ కనిపిస్తుంటారు. గ్రామాల్లో డబ్బులు అవసరమున్నవారిని గుర్తించి ఐదుగురు మహిళలను ఒక సంఘంగా ఏర్పాటు చేస్తున్నాయి. సంఘానికి రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు అప్పులు ఇస్తాయి. సంస్థ ప్రతినిధులు అడ్వాన్స్‌గా రూ.లక్షకు రూ.10వేల చొప్పున తీసుకుని ఆపై వారం వారం సంఘం రూ.10వేలు చెల్లించేవిధంగా ఒప్పందం కుదుర్చుకుంటారు. ఈ విధంగా పది వారాల పాటు రికవరీ ఏజెంట్లు ఇళ్ల వద్దకు వచ్చి డబ్బులు వసూలు చేసుకుని వెళ్తారు. గ్రూపులో ఏ ఒక్కరు వాయిదా ఆలస్యం చేసిన మిగిలిన వారిని బాధ్యులను చేసి వారినుంచి సొమ్ము వసూలు చేస్తారు. ఒకవారం వాయిదా ఆలస్యమైతే చక్రవడ్డీతో వసూలు చేస్తారు.

పేదలే టార్గెట్ మైక్రో ఫైనాన్స్ సంస్థలు ప్రధానంగా పేదలను టార్గెట్ చేస్తున్నాయి. వారి నుంచి రేషన్ కార్డ్, ఓటరు ఐడీ, ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను తీసుకుని రుణాలు ఇస్తున్నాయి. బ్యాంకుల్లో రుణాలు పొందాలంటే నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్, సిబిల్ స్కోర్, నెల వేతనం, ఐటీ రిటర్న్స్ ఇలా అనేక నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. లేదంటే బంగారం, ఆస్తులు వంటివి తనఖా పెట్టాలి. అయితే మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఎలాంటి పూచీకత్తు లేకుండా కేవలం ధ్రువపత్రాలను తీసుకొని రుణాలు ఇస్తున్నాయి. దీంతో పేదలు వాటిని ఆశ్రయించి అధిక వడ్డీలకు బలవుతున్నారు.

చిరు వ్యాపారులే లక్ష్యం కల్లూరు మున్సిపాలిటీ,గ్రామ పంచాయతీ కేంద్రాలలో టీ కొట్టు దుకాణాలు, కిరాణా దుకాణాలు, కూరగాయలు, చికెన్ సెంటర్ల నిర్వాహకులే లక్ష్యంగా ఈ సంస్థలు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తాయి. వాటి ప్రతినిధులు రోజువారీ, లేక వారం వారం వాయిదాల పద్ధతిలో డబ్బులు వసూలు చేస్తారు. ఫైనాన్స్ సంస్థలు డబ్బు వసూలు కోసం నిరుద్యోగులైన యువకులను తక్కువ వేతనాలకే ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఈ యువకులు రికవరీ ఏజెంట్లుగా అప్పు తీసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి వసూలు చేసుకుని సంస్థల్లో చెల్లిస్తుంటారు. అప్పులు చెల్లించడం ఏ మాత్రం ఆలస్యమైన ఈ రికవరీ ఏజెంట్లు చేసే అఘాయిత్యాలు అన్ని ఇన్నీకావు. అప్పు తీసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరువు తీస్తారు. కొంతమంది వీరి ఆగడాలు భరించలేక గ్రామం వదిలి వెళ్లిన సంఘటనలున్నాయి.

సత్తుపల్లి నియోజకవర్గ ఐదు కేంద్రాల్లో మైక్రోఫైనాన్స్ సంస్థలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ కేంద్రాలుగా ఈ మైక్రోసంస్థలు కార్యకలాపాల కొనసాగిస్తున్నాయి. కొందరు ప్రయివేటు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి అనధికారికంగా ఫైనాన్స్ సంస్థలు నడుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఏ మాత్రం పట్టించుకోకుండా అధిక వడ్డీలకు అప్పులిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. అప్పులు తీసుకున్న వారితో ప్రాంసరీనోటు, చెక్కులు రాయించుకుంటారు. కొన్ని సందర్భాల్లో ఆస్తుల ఒరిజనల్ పత్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. అప్పులు చెల్లించకపోతే వడ్డీలకు వడ్డీలు వేసి వారి ఆస్తులు తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు.దీనిపై పోలీస్ కమిషనర్ వారు స్పందించి మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు మరియు గిరి గిరి వడ్డీ ఫైనాన్స్ వ్యాపారులు. గ్రామాలలో పది రూపాయలకు వడ్డీ పేరుతో లక్షలకు లక్షలు సామాన్య ప్రజలను దోచుకుంటున్న వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు పోలీస్ శాఖ వారిని కోరారు.

# దామరచర్ల యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతికి అంకితం





**-యాదాద్రి తొలి విద్యుత్ యూనిట్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క**
**-భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆగస్టు15 నాటికి ఉద్యోగాలు కల్పిస్తాం హామీ ఇచ్చిన.... డిప్యూటీ సీఎం**



**మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు01:(సామాజిక తెలంగాణ):-**
నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్-1ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి శుక్రవారం జాతికి అంకితం చేశారు. 970 కోట్ల వ్యాయామంతో పవర్ ప్లాంట్ నిర్మించినున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు. యూనిట్ - 1ను కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్ (సిఓడి) చేసిన మంత్రుల బృందం మన మహోత్సవంలో భాగంగా ప్లాంట్ లో మొక్కలు నాటి మంత్రులు అనంతరం ప్లాంట్ పనుల పురోగతిపై జెన్కో, బీహెచ్ఈఎల్ అధికారులతో సమీక్ష సమావేశం.
నిర్వహించరు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో భూనిర్వాసితుల సమస్యలను ఆలకించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్లాంట్లో పనిచేసే వారందరికీ వసతి కల్పించేందుకు గృహ నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేసాం. ఇప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం సుస్థిర పాలన అందించే ప్రజా ప్రభుత్వం మా ప్రభుత్వమని అన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు రోఫ్ బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలని దృఢ నిర్ణయాన్ని తీసుకున్నాం అని, అందులో భాగంగా ఇప్పటికే 114 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. అలాగే స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విన్నపం మేరకు 246, ఆర్ఓఎఫ్ఆర్ కింద 113 లో కలిపి వాటిని కూడా ఆగస్టు 15 వరకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. యాదాద్రి పవర్ ప్లాంట్ తో పాటు పులిచింతల భూ నిర్వాసితులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం ఆలోచన అని అన్నారు. ప్రజలందరి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజాధనం వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయానికి పవర్ ప్లాంట్ పూర్తయ్యేలా వెంటపడి మరి పనులు చేపిస్తున్నాం. గత ప్రభుత్వం ప్లాంట్ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి. ప్రభుత్వంపై అధిక భారమైనప్పటికీ తమది ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ తీసుకొని ప్రాజెక్టు పనులు వేగవంతం చేశాం. రెండవసారి కూడా ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చేయటంలో సఫలీకృతం అయ్యాం. ఇప్పటికే రెండో యూనిట్ ఉత్పత్తి ప్రారంభం కాగా, మొదటి యూనిట్ ను నేడు ప్రారంభించాము. మిగిలిన మూడు యూనిట్లను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే జనవరి 26 నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో ప్రారంభిస్తాం. ఉద్యోగుల, సిబ్బంది కొరకు అన్ని సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ ఏర్పాటు శంకుస్థాపన చేసాం. అత్యంత ఉన్నత ప్రమాణాలతో విద్య వైద్యం అందించేందుకు పాఠశాల,వైద్యశాల నిర్మిస్తున్నాం. వైటిపిఎస్ ఉద్యోగులు సిబ్బందితోపాటు సమీప ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం అందిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన మొయినాబాద్ కాంగ్రెస్ నాయకులు

**సామాజిక తెలంగాణ (మొయినాబాద్)**
మొయినాబాద్ మండలకేంద్రంలో ఆర్థికశాఖ మంత్రివర్యులు, దుద్దిల్లా శ్రీధరబాబు, మైనాంపల్లి అనుమంతరావు, గారినీ మర్యాద పూర్వకంగా, మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిఏ సి



యస్ చైర్మన్ మందడి చంద్రారెడ్డి, మందడి రాఘవరెడ్డి, బండారి చంద్రారెడ్డి, బద్దం మహేందర్ రెడ్డీ, బండారి ఓంరెడ్డి, మందడి మల్లారెడ్డి, తదితరులు కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది.

Printed published owned by podila Venkata Ramana printed at Kiran printers HN.2-27/p-83/82 published from podila publications HNo.2-27/p-83/82 editor p. Venkataramana rni no APTEL/2011/39851 mobile number no 9133399979/7330899979 email: samajika news 10@gmail.com www. Samajika Telangana daily.in